

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శనివారం 28-11-2026 పేజీలు : 16



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు ,ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ రవి శంకర్ .

గుండెపోటుతో సాదుల్ల పోశెట్టి

ఆకస్మిక మృతి

- భైంసా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే విషాదం

బాసర :నవంబర్ 27:విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా బాసర మండలంలోని కిర్గుల్ (కె) గ్రామానికి చెందిన సాదుల్ల పోశెట్టి (47) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. శుక్రవారం ఆయనకు అకస్మాత్తుగా ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే తుదిశ్వాస విడిచారు.మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఎంతో కలుపుగోలుగా ఉంటూ అందరితో ఆప్యాయంగా మెలిగే పోశెట్టి ఆకస్మిక మరణంతో కిర్గుల్ (కె) గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి వట్ల గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మహిళలపై హింస నిర్మూలనకు నిర్వహిస్తున్న 16 రోజుల

ప్రత్యేక అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి మల్లేశ్వరి సూచనల మేరకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహముత్తారం మండలంలోని మీనాజీపేట, ఎర్రగుంట, కిష్టాపురం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మీనాజీపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు.



16 పేజీలో...

క్లైమేట్ కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించిన సి.ఎం.



హైదరాబాద్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : నదీ పరివాహక ప్రాంతాల్లోనే నాగరికత అభివృద్ధి చెంది ఉందని సీఎం అన్నారు.

సహజ వనరులను చెరబట్టి విధ్వంసం చేస్తే వచ్చే పరిణామాలే సునామీలు, కరువు వంటి ప్రకృతి విపత్తులు.క్లైమేట్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సీఎం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సూచించినట్లు వివరించారు.

సమతుల్యత పాటించకపోతే భవిష్యత్ తరాలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన అన్నారు.

10 పేజీలో...

2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాల గణపురం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని క్రీడా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించే లక్ష్యంతో రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.

5 పేజీలో...

అంధకారంలో "కుకునూరుపల్లి "ఆసుపత్రి

- వారం రోజులుగా నిలిచిన విద్యుత్ సరఫరా.. రోగులకు తప్పని ఇబ్బందులు
- వ్యాక్సిన్లు, ఇన్సులిన్ నిల్వపై ఆందోళన.. రాత్రివేళ అత్యవసర రోగులకు అవస్థలు
- మూడు రోజుల్లో విద్యుత్ పునరుద్ధరిస్తాం: డీఎంహెచ్ఓ

2 పేజీలో...



ట్రక్ పార్క్ భూముల వేలంపై ఎమ్మెల్యే ఆందోళనలు వృథా

- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

- హైకోర్టు తీర్పుతో ఎమ్మెల్యేకు నిరాశే మిగిలింది



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28:కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలాన్ని అడ్డుకోవాలంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేపట్టిన ఆందోళనలు, ధర్నాలకు హైకోర్టు తీర్పుతో తెరపడిందని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ భూముల వేలానికి హెచ్ఎండీఏకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే చేపట్టిన నిరసన కార్యక్రమాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయని ఆయన వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో అప్రతిష్టపాలు చేయాలనే రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ ఆందోళనలు చేపట్టారని యుగంధర్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ హడావుడి చేసిన ఎమ్మెల్యేకు కోర్టు తీర్పు నేపథ్యంలో ఇబ్బందికర పరిస్థితి ఎదురైందని విమర్శించారు. ప్రభుత్వ విధానాలను రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు.

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను చేపడుతోందని మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వ నిర్ణయాలకు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని ఆయన కోరారు.

ఓంకారేశ్వర శివాలయం నూతన అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఎన్నిక

- పాపిరెడ్డి నగర్‌లో ఘనంగా సన్మానించి శు

భాకాంక్షలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28:వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో గల శ్రీ ఓంకారేశ్వర శివాలయం -- భక్త మార్కండేయ దేవాలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా మల్లికార్జున్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మల్లికార్జున్ ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమల్లారెడ్డిలో ఇందిరమ్మ భీమా పథకానికి వేగం

భిక్కనూరు, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ భీమా పథకం అమలు ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. పథకానికి సంబంధించి గ్రామస్థులకు పూర్తి వివరాలు తెలియజేస్తూ, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా గ్రామ పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపుతోంది. పథకం ప్రయోజనాలు, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎవరూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను కోల్పోకుండా చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా పథకంపై అవగాహన లేని కుటుంబాలకు వివరాలు తెలియజేస్తూ, అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారు.

ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భీమా పథకం ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు పథకానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని, అర్హత ఉన్నవారు అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ పథకాల అమలులో గ్రామస్థాయిలో అధికారులు, పాలకవర్గం సమన్వయంతో పనిచేయడం



అభినందనీయమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం చేరేలా మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

అంధకారంలో "కుకునూరుపల్లి "ఆసుపత్రి

- వారం రోజులుగా నిలిచిన విద్యుత్ సరఫరా.. రోగులకు తప్పని ఇబ్బందులు

- వ్యాక్సిన్లు, ఇన్సులిన్ నిల్వపై ఆందోళన.. రాత్రివేళ అత్యవసర రోగులకు అవస్థలు

- మూడు రోజుల్లో విద్యుత్ పునరుద్ధరిస్తాం: డీఎంహెచ్ఓ

కుకునూరుపల్లి, నవంబర్ 27, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా లేక అంధకారంలోనే కొనసాగుతోంది. గతంలో చోటుచేసుకున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆసుపత్రిలోని విద్యుత్ వైరింగ్ పూర్తిగా కాలిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై ఇప్పటికె ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు వైద్యాధికారి కిరణ్ వెల్లడించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు చీకట్లో అవస్థలు పడుతున్నారు. విద్యుత్ సౌకర్యం లేక వైద్య సేవలకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు వ్యాక్సిన్లు, ఇన్సులిన్ వంటి మందులను నిర్దిష్ట ఉష్ణోగ్రతలో ఫ్రిజ్‌లలో నిల్వ చేయాల్సి ఉండటంతో వాటి భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా సిబ్బందిలో మెజారిటీ మహిళలే ఉండటంతో రాత్రివేళ విధులు నిర్వహించే సమయంలో కనీస సౌకర్యాల వినియోగానికి, విధుల నిర్వహణకు



ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయమై శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ)ను "విజన్ ఆంధ్ర "వివరణ కోరగా మరో మూడు రోజుల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. వారం రోజులుగా కొనసాగుతున్న సమస్యను వెంటనే పరిష్కరించి ఆసుపత్రిలో సాధారణ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

దీక్షా దివస్ కు మహిళలు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలి

18వార్డులో కౌన్సిలర్ సుప్రజా నవీన్ ఆధ్వర్యంలో మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈనెల 29వ తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అలుగునూర్ లో నిర్వహించే దిక్షా దివస్ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక 18వ వార్డు కౌన్సిలర్ వాలా సుప్రజానవీన్ మహిళలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున స్థానిక కౌన్సిలర్ వాలా సుప్రజానవీన్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి 18వ వార్డులో ఇంటింటికి స్వయంగా వెళ్లి ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివాస్ ప్రాధాన్యతను మహిళలకు వివరిస్తూ మహిళలకు బొట్టుపెట్టి ప్రతి ఒక్కరు పెద్దఎత్తున హాజరుకావాలని ఆహ్వానించారు. మహిళల భాగస్వామ్యం పెంపొందించడంతోపాటు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలు మహిళలు, ప్రజలు హాజరయ్యేలా ముందస్తు ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి తెలిసేరా కేసిఆర్ చేశారని,మిలిటెంట్ మార్చ్, సకల జనుల సమ్మె లాంటి ఎన్నో ఉద్యమాలతో తెలంగాణ కోసం పోరాడి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఏర్పడిందన్నారు.ఈనెల 29వ తేదీన దిక్షా దివస్ సందర్భంగా



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాదెపాక రవీందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెరుక భాగ్యరెడ్డి, నాయకులు అన్వర్ పాషా,మాజీ వార్డ్ కౌన్సిలర్ బొజ రమరవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడబోయిన రజిని, మాజీ ఎంపీపీ లకావత్ మానస,జడ్పీటీసీ భూక్యా మంగ,బండి పుష్ప,గడ్డం నదానందం,చిదురాల అశ్విని,భారతమ్మ,మిలకూరి రవి,అనురాధ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతా కుటుంబానికి ఆర్థిక భద్రత

- హుస్నాబాద్ 13వ వార్డులో అర్హులైన వారు నమోదు చేసుకోవాలి

- కాంగ్రెస్ నాయకుడు13వ వార్డు ఇన్చార్జి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 27 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద,మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తోందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకుడు13వ వార్డు ఇంచార్జి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఈ పథకంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని 13వ వార్డు ప్రజల కోసం బీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో, గోదాంగడ్డ బస్తీ దవాఖానలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ పథకం ద్వారా కుటుంబంలో సంపాదించే ఒక వ్యక్తికి జీవిత బీమా కల్పిస్తారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో వారి నామినీకి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుంది.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వ్యక్తులు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని వార్డు ప్రజలను కోరారు.కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచే సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు.13వ వార్డు పరిధిలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని వార్డు ప్రజలను కోరారు.

కర పత్రాలకు, ప్రొసీడింగ్‌లకు తేడా తెలుసుకోవాలి

- వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు..

- సర్పంచ్ సున్నం సుదర్శన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల ఘాటు స్పందన



కుకునూరుపల్లి, నవంబర్ 27,విజన్ ఆంధ్ర : కర పత్రాలకు, ప్రొసీడింగ్‌లకు మధ్య ఉన్న తేడాను తెలుసుకుని మాట్లాడాలని ఎల్లాయిగూడ సర్పంచ్ సున్నం సుదర్శన్‌కు కాంగ్రెస్ నాయకులు సున్నం భిక్షపతి, బింగి నరేష్, ఏలేటి కిషన్ రెడ్డి, సున్నం సురేందర్, మాసపాక సుకేష్, మాసపాక రామచంద్రం హితవు పలికారు. శుక్రవారం ఎల్లాయిగూడ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో లబ్ధిదారులకు పంపిణీ చేసింది కేవలం బీమా పత్రాలు మాత్రమేనని, వాటికి ప్రొసీడింగ్ కాపీలు ఉండవనే విషయాన్ని సర్పంచ్ గుర్తించాలని అన్నారు. బీమా కర పత్రాల పంపిణీకి, ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాల్లో జారీ చేసే ప్రొసీడింగ్‌లకు మధ్య వ్యత్యాసం ఉంటుందని, ఈ విషయం తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. ఏదైనా అంశంపై అభ్యంతరాలు ఉంటే ముందుగా పూర్తి వివరాలు తెలునుకుని మాట్లాడాలని సూచించారు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా బహిరంగ వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడమే లక్ష్యంగా కాకుండా ప్రజలకు వాస్తవాలు తెలియజేయడంపై దృష్టి పెట్టాలని, ఇకనైనా అవగాహన లేకుండా మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించారు.

ఇళ్లు కోల్పోతున్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలి

- సర్పంచ్ బండి స్వామి, భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు, ఈజీసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్

- 1203 విత్ పర్మిషన్, 1062 విత్ ఔట్ పర్మిషన్ జాబితాల పునఃపరిశీలనకు విజ్ఞప్తి

- స్థానిక, స్థానికేతరులను గుర్తించేందుకు ముగ్గురు అధికారులతో ఉమ్మడి విచారణ చేపట్టాలని కలెక్టర్‌కు వినతి



భూపాలపల్లి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): తాడిచర్ల టీఎస్ జెన్‌కో ఉపరితల బొగ్గు గని ఓసీపీ బ్లాక్-1 పరిధిలోని 500 మీటర్ల డేంజర్ జోన్‌లో నివాస గృహాలు కోల్పోతున్న స్థానికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి, భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు, ఈజీసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్ కోరారు. ఈ మేరకు సర్పంచ్ బండి స్వామి, దండు రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా డేంజర్ జోన్ పరిధిలోని నివాస గృహాల సేకరణ, పునరావాస ప్యాకేజీ అమలులో నిజమైన స్థానిక లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని అధికారులను కోరారు. అధికారులు ప్రకటించిన విత్ పర్మిషన్ జాబితాలో 1203 గృహాలు, విత్ ఔట్ పర్మిషన్ జాబితాలో 1062 గృహాలు ఉన్నాయని, ఈ రెండు జాబితాలను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక, స్థానికేతరులను గుర్తించాలి

విత్ పర్మిషన్ జాబితాలో ఉన్న స్థానికేతరులను గుర్తించాలని, విత్ ఔట్ పర్మిషన్ జాబితాలో ఉన్న స్థానికులను గుర్తించి అర్హత మేరకు విత్ పర్మిషన్ జాబితాలో చేర్చాలని కోరారు. స్థానికేతరులను నిబంధనల ప్రకారం మరో జాబితాలో పరిగణించాలని పేర్కొన్నారు. ఇందుకోసం ఎంపీడీవో, తహసీల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారులతో ఉమ్మడి విచారణ నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించాలని వినతిపత్రంలో సూచించారు.

అర్హులందరికీ పునరావాస ప్యాకేజీ అందించాలి

పునరావాస ప్యాకేజీలో పేర్లు నమోదు కాని బాధిత కుటుంబాల దరఖాస్తులను తిరిగి పరిశీలించి అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని కోరారు. 2022 డిసెంబర్‌లో ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకటించినప్పటికీ సామాజిక ఆర్థిక సర్వే (గ్రాజూ) ఆలస్యంగా 01-07-2026న ప్రారంభించిన నేపథ్యంలో, ప్యాకేజీ అందించే సమయానికి 18 సంవత్సరాలు నిండిన వారిని కూడా అర్హులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

రెండు గుంటల స్థలం లేదా అదనపు పరిహారం ఇవ్వాలి

పునరావాసం కింద రెండు గుంటల ఇంటి స్థలం కోరిన బాధితులకు స్థలం కేటాయించాలని, భూమికి బదులుగా నగదు కోరుకునే వారికి గ్రామంలో ప్రస్తుతం ఉన్న స్థానిక మార్కెట్ ధర కంటే 50 శాతం అదనంగా చెల్లించాలని కోరారు.

గతంలో సర్వేలో లేని ఇళ్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి

2012-2013లో ప్రకటించిన 1329 ఇళ్లతో పాటు వారసులు నిర్మించుకున్న, కుటుంబ అవసరాల కోసం నిర్మించిన నివాస గృహాలకు అనుమతులు లేకపోయినా పరిగణనలోకి తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

పలువురు నిర్వాసితులు పాల్గొనడం

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, భూ నిర్వాసితుల కమిటీ ఉపాధ్యక్షుడు బండి రాజయ్య, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, నిర్వాసితులు కేసారపు చంద్రయ్య, ఇందారపు చంద్రయ్య, తాండ్ర మల్లేష్, రామిడి గట్టయ్య, అర్ని సత్యనారాయణ, దన్నపనేని సురేష్ రావు, ఇందారపు శివకుమార్, ఎండి అజ్మత్ అలీ, ధనంజయులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



పిప్రిలో రూ.5 లక్షల బీమా పథకం దరఖాస్తుల పరిశీలన

గాదిగూడ, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రూ. 5 లక్షల బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తు పత్రాలను గాదిగూడ మండల కేంద్రంలోని పిప్రి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దరఖాస్తుల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిడాం అంజుబాయి రాజు, ఎంపీవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌తో పాటు గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భగీరథపల్లి పాఠశాలలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు

భిక్కనూర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండలం భగీరథపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక నేత్ర పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలు ఉన్నవారిని గుర్తించింది.

దోమకొండ నేత్ర వైద్యాధికారి రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల కంటి చూపును క్షుణ్ణంగా పరీక్షించారు. ముఖ్యంగా వక్రీభవన దృష్టి లోపాలను గుర్తించి, అవసరమైన విద్యార్థులకు కళ్లద్దాలు అందించేందుకు వైద్య సిబ్బంది చర్యలు చేపట్టారు. కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు.

చిన్న వయస్సులోనే కంటి సమస్యలను గుర్తించి సరైన చికిత్స అందించడం వల్ల విద్యార్థుల చదువుకు ఆటంకాలు కలగకుండా చూడవచ్చని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న ఇలాంటి వైద్య పరీక్షలు ఎంతో ప్రయోజనకరమని ఉపాధ్యాయులు తెలిపారు.



ఈ కార్యక్రమంలో జాతీయ బాల ఆరోగ్య కార్యక్రమం వైద్యాధికారి, వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలు లేదు - చూలు లేదు,- కొడుకు పేరు సోమ లింగం

- ముఖ్యమంత్రికి నిరుద్యోగుల విజ్ఞప్తి

ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నిజామాబాదు నవంబర్ 27: ఆలు లేదు - చూలు లేదు,- కొడుకు పేరు సోమ లింగం అన్నట్లుగా ఉంది.నీళ్ళు నిధులు ఉద్యోగాలు వస్తా యని ఆశతో తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తెలంగాణ వ్యాప్తగా వ్యాయమ నిరుద్యోగు లు రోడ్ల మీద కబడ్డీ, ఖో - ఖో వాలీ బాల్ క్రీడలు ఆడి ఉద్య మాలు చేశామని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునై టెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గ నైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి. సత్య గౌడ్ సెక్రటరీ జెనరల్ బి.ఆర్ నర్సింగ రావు శుక్రవారం పత్రికలు విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

నిరుద్యోగుల బాధలు ఎవరూ పట్టించు కొంటారు ?

తెలంగాణ రాష్ట్రంలోని వ్యాయమ విద్య నిరుద్యోగుల గోసలు " ఆచమ్య గొచారంల మారింది" తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగాలు రాకుండానే వయసు మీరి పోతున్నారని పిల్లల్ని కన్న తల్లి దండ్రుల ఆవేదనను తీర్చే వారు ఎవరూ ? గత టి. ఆర్. ఏస్, & బి. ఆర్. ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులు ఉద్యగాలు రాకుండా పిట్టల్లా రాలి పోయారు.ఇది ఇలా ఉండగా గత టి. ఆర్. ఎస్ & బి.ఆర్.ఏస్ ప్రభుత్వంలో వ్యాయమ నిరుద్యోగ లను నియమించకుండ నిర్లక్ష్యం చేశారని ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయమ విద్య డిప్లొమా చేసిన వారు 45,763 మంది కాగ వ్యాయామంలో డిగ్రీ చేసిన వారు 32,765 , మరియు వ్యాయామంలో పీ.జి చేసిన వారు 17,223 మంది నిరుద్యో గులుగా ఉన్నారని, వ్యాయమ నీరుద్యోగులు గత అక్టోబర్ నెలలో 21,231 మంది ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండానే పదవీ విరమణ అయ్యారని వారు వేదన వ్యక్తం చేసారు.ఉమ్మడి రాష్ట్రం విడి పోయిన తర్వాత ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో డీ.ఎస్. సి పెట్టలేక వ్యాయమ మరియు ఉపాధ్యాయులను నియమించ లేదు.కానీ టి. పీ. ఎస్. సి. ద్వారా మాత్రం అనేక నియా మకాలు జరిగిన వాటిల్లో అన్ని అక్రమాలే జరిగినట్లు పైగా గ్రూప్ × & ×× క్వశ్చన్ పేపర్ లు ఎలా బయటి కి వచ్చాయి ? గ్రూప్ ×× ఆన్సర్ షీట్స్ లపై వైట్నర్ వాడలేదా ?ఈ విషయంలో రాష్ట్ర హై కోర్ట్స్ మంద లించ లేదా ? టీ. పి. పి. ఎస్. సి.ఉద్యోగికి గ్రూప్ × పోస్ట్ ఎలా వచ్చింది ఇలాంటి నిజాలన్ని యావత్ తెలంగాణ ప్రజలకు తెలిసిందే.

ఎన్నికల హామీలు ఉట్టిదేనా ?

గత ఏం. ఎల్. ఏ ఎన్నికల హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పార్ట్ టైం కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ గెస్ట్ ఫ్యాకల్టీ వాళ్లందర్నీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. మార్పు కోసం మా పోరగాల్లకు టీచర్స్ ఉద్యోగాలు వస్తాయని

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చు కుంటే " ఇప్పటి దాకా ఒక్క డి. ఎస్. సి (జిల్లా టీచర్ ఎంపిక కమిటీ) పెట్టలేదని పిల్లల్ని కన్న తల్లి దండ్రుల ఆవేదనను ఎవరూ తీరుస్తారన్నదే ప్రశ్న.



నిధుల కేటాయింపుతోనే లక్ష్యం నెరవేరుతుందా?

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను కేవలం ఒక క్రీడా వేడుకగా కాకుండా, తెలంగాణ లో క్రీడా సంస్కృతికి పునాది అయినప్పటికీ, వాటి ఫలితాలు క్రీడాకారులకు ఎంతవరకు చేరుతాయన్నదే అసలు ప్రశ్న. స్టేడియాల నిర్మాణం, ఆధునీ కరణతోపాటు వాటి నిరంతర నిర్వ హణ, నిపుణులైన కోచ్‌ల నియామకం, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభను గుర్తించడం, యువతకు క్రమబద్ధమైన శిక్షణ అందించడం వంటి అంశాల పైనా ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టి సారించాల్సి ఉంటుందని ప్రముఖుల అభిప్రాయం ఉంది.

స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎందుకు ?

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రొఫెసర్ కాసిం గారు చేసిన వ్యాఖ్యలు ఎంతో ఆలోచనా త్మకంగా, భవిష్యత్ క్రీడా విధానానికి మార్గదర్శ కంగా ఉంటుందని పీ.ఈ.టీ. లు మరియు ఫిజికల్ ఎడ్యు కేషన్ వ్యవస్థ ను బలోపేతం చేసి ప్రభుత్వాలు ఇప్పటికీ పీఈటీల నియామకాలు చేపట్టకుండా, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశా లల్లో ప్రక్షాళన చేయ కుండా కేవలం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే అది పరిపూర్ణత సాధించదని స్పష్టంగా తెలియ జేశారు.

యువతకు ఉపాధి కావాలి - క్రీడలు ఎందుకు ?

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో జరగనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ఎందుకని యువత కు ఉ పాధి కావాలని నిరుద్యో గులు కోరుచున్నారు." ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 21 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 203 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి వెల్లడించారు.బాగానే ఉంది కానీ ఇదే డబ్బులతో

ప్రతి ఉచ్చతర ప్రైమరీ,ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉ పాధ్యాయులను నెలకు 10,000/- కన్సలిడేటెడ్ వేతనంతో నియమింప జేసీ (05) సంవత్సరాల పాటు పని చేయాలనీ కోరుతే కొన్ని వేల మంది నిరుద్యోగుల కుటుంబాలు జీవించడమే కాకుండ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేరు చిరస్తాయిగ నిలిచి పోతుందని తెలంగాణ రాష్ట్ర వ్యాయామ విద్య మైత్రి సంగం అధ్యక్షులు సత్య గౌడ్, కార్యదర్శి బి నర్సింగరావు అభిప్రాయాన్ని తెలియజేశారు .

గ్రామీణ స్థాయిలో వ్యాయమ విద్య పటిష్టం చేయాలి

గ్రామీణ స్థాయిలో వ్యాయామ విద్యను ప్రటిష్టశీ చేయడానికి నిధులు మంజూరు చేయడం లేదు. దీంతో గ్రామీణ స్థాయిలో ఎందరో విద్యార్థిని విద్యార్థులు స్వయం శక్తితో వ్యాయామంలో

అరితేరిన వారు ఉన్నారు, ఇలాంటి వారిని ప్రభుత్వం ఆధునిక పద్ధతిలో క్రీడల్లో శిక్షణ ఇస్తే జాతీయ మరియు ఒలంపిక్ పోటీలలో తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ఉంటాయి ఇవేవీ కాకుండా క్రీడల పేరుతో కోట్లాది రూపాయలు వృధా చేయడం తప్పే అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమికంగా ప్రైమరి పాఠశాల స్థాయిలో వ్యాయమ విద్యను పాటిష్టం చేయకుండా, వ్యాయమ ఉపాధ్యాయులు నియమించ కుండ క్రీడల పేరుతో కొట్లాది రూపాయల నిధులు ఖర్చి చేయడం కంటే రాష్ట్రంలోని ప్రతి అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఒక పీ. ఈ.టి.ని,ప్రతి ఉన్నత పాఠశాలల్లో స్కూల్లో ఒక పీ. ఈ.టి./ పీ. డి. తో పాటు పీ. డి./ వివిధ క్రీడా కోచ్ లని,ప్రతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో (02) పీ. డి. లతో వివిధ క్రీడా కోచ్ లని, నియమిస్తే తెలంగాణ రాష్ట్రం క్రీడల్లో రైసింగ్ తెలంగాణగ మారి పోతుంది.

ఉమ్మడి రాష్ట్రంలోనే ఉద్యోగాల జాతర

ఇది ఇలా ఉండగా 1984-85 లో మాజి ముఖ్య మంత్రి నందమూరి తరక రామా రావు హయంలో నెలకు 398/- కన్సాలిడేటెడ్ వేతనంతో ప్రతి ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యా యులతో పాటు వ్యాయమ ఉపాధ్యా యులు నియమించి నాటి నిరుద్యోగ సమస్యను తీర్చగా నేడు ఆనాటి ఉపాధ్యా యులు ఎన్.టీ.ఆర్.ను దేవునిగా కొలుస్తున్నారని సత్య గౌడ్, నర్సింగ్ రావు గుర్తు చేశారు

ఇలా చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రైమరీ, ఉచ్చతర,ఉన్నత పాఠశాలలు, నెలకు రూ, 10,000/- జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో నెలకు రూ, 25,000/- డిగ్రీ మరియు "డైట్ కళాశాలల్లో " సబ్జెక్ట్ ఉ పాధ్యాయుల తో పాటు వ్యాయామ డైరెక్టర్లకు రూ, 50,000/- వరకు కన్సాలిడేటెడ్ వేతనంతో నిరుద్యోగ సబ్జెక్ట్ ఉపాధ్యా యులతో పాటు వ్యాయామ డైరెక్టర్లు గా నియమిస్తే కావున తెలంగాణ ముఖ్య మంత్రిగ మీరు ప్రత్యేక డి. ఎస్. సి ఏర్పాటు చేసి టీచర్ ట్రైనింగ్, వ్యాయామంలో డిప్లొమా, డిగ్రీ, పి. జి చేసిన వారిని అటెండర్, జూనియర్ అసిస్టెంట్,కూడా వయస్సు మీరి పోతున్న నిరుద్యోగుల్ని నియమిస్తే నిరుద్యోగ సమస్య కొంచెం అయిన తీరిపోతుంది మరో 10 మీరే ముఖ్య మంత్రి గా మీరే ఉంటారని పైగా తెలంగాణ ప్రభుత్వా అధికారంలో ముఖ్య మంత్రిగ ఉన్న మీకు మంచి పేరు వస్తుందని వి.సత్యగౌడ్, నర్సింగ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముధోల్‌లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

జన్మదిన వేడుకలు

రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు



ముధోల్: నవంబర్ 27:విజన్ ఆంధ్ర : మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి భోంస్లే నారాయణరావు పటేల్ జన్మదిన వేడుకలను ముధోల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణరావు పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. పార్టీకి, నియోజకవర్గ ప్రజలకు ఆయన మరిన్ని సేవలుఅందించాలనినాయకులుఅభిలషించారు. ఈ కార్యక్రమంలో అష్ట సర్పంచ్ రావుల లవణ్య శ్రీనివాస్, పతంగి కిషన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, పల్లె నాగేష్, వార్డు సభ్యురాలు లక్ష్మి, గోవింద్, పటేల్ యశ్వంత్, చక్రధర పటేల్, వహీద్, భోజరం యాదవ్, అనిల్, మీనాజ్, గంగాధర్, రాంనాథ్, వార్డ్ మెంబర్ ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

జంగంపల్లిలో శరవేగంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

--అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందించడమే లక్ష్యం

-- సర్పంచ్ శ్రీ వాణి వాసు యాదవ్



భిక్కనూర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా బీమా భరోసా కల్పించాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా పథకం ప్రయోజనానికి దూరం కాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

గ్రామంలో సుమారు 1,400 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని, ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం అర్హులైన కుటుంబాలను గుర్తించి పథకంలో చేర్చేందుకు అవసరమైన వివరాలను సేకరిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి దయాకర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అర్హులైన కుటుంబాలు మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ వాణి వాసు యాదవ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే కీలకమైన సంక్షేమ కార్యక్రమమని అన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందించేందుకు గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి అవసరమైన పత్రాలు, వివరాలను అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

గ్రామస్థాయిలో పథకం అమలు వేగవంతం కావడంతో అర్హులైన కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వ సంక్షేమ లక్ష్యాలకు అనుగుణంగా అర్హుల గుర్తింపు, వివరాల సేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు గ్రామపంచాయతీ యంత్రాంగం చర్యలు చేపడుతోంది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ వాణి వాసు యాదవ్, పంచాయతీ కార్యదర్శి దయాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలి'



మందమర్రి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : విధుల్లో సమన్వయంతో పనిచేస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయంలో పర్సనల్,అకౌంట్స్,సివిల్,ఐఈడి విభాగాలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం లలిత్ ప్రసాద్,ఏజియం ఎఫ్ అండ్ ఏ ప్రసాద్,డిజియం పర్సనల్ అశోక్,ఐఈడీ కిరణ్ కుమార్,సివిల్ మదీనా భాష తదితరులు పాల్గొన్నారు.

2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వనపర్తిలో జనగామ జిల్లా స్థాయి ఖేలో ఇండియా క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం..

- విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే



లింగాల గణపురం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని క్రీడా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించే లక్ష్యంతో రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.

లింగాల గణపురం మండలం వనపర్తి గ్రామంలోని పీవీఆర్ పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఎ=హీూ) జనగామ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడా రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ, క్రీడా పాఠశాలలు, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు రాష్ట్రంలో ఖేలో ఇండియా క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్న ఈ పోటీల్లో మొత్తం 29 క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల మధ్య విద్యతో పాటు క్రీడల్లోనూ ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని సూచించారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో క్రీడా మైదానం ఉండాలని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా నిర్వాహకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో సుమారు 60 లక్షల మంది విద్యార్థులు ఉండగా, వారిలో 32 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ పాఠశాలల ద్వారా సుమారు 8 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు. పటిష్టమైన విద్యా వ్యవస్థ ఉన్న దేశమే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

జనగామ జిల్లా ఎ=హీూ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రశంసించారు. ఇలాంటి పోటీల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ=హీూ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శైలజ ఉపేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సాదం విజయ్ మనోహర్, ఎ=హీూ జిల్లా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

- కేసు నమోదు చేసుకొని విచారిస్తున్న పోలీసులు

భూపాలపల్లి జిల్లా (మహాముత్తారం) 27 నవంబర్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యనమనపల్లికి గ్రామానికి చెందిన అట్టెం సారయ్య (40) గుర్తు తెలియని వాహనం ఢీ కొనుడుతో అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితే సమ్మక్క వెంకటయ్య దంపతుల ఐదుగురు సంతానం కాగా అందులో ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు వీరిలో అందరికన్నా పెద్ద కుమారుడు అట్టెం సారయ్య కుల వృత్తి దృశ్య చెరుకు వెళ్లి చాపలు పట్టి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు, ఈ ఘటనతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సారయ్యకు భార్య ఒక కూతురు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి వివరాలు తెలుసుకుంటున్నారు.



మృతదేహాన్ని భూపాలపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రికి తరలించారు.

బండమీదిపల్లిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహబూబ్‌నగర్ జిల్లా బండమీదిపల్లి (పాలమూరు విశ్వవిద్యాలయం సమీపంలో) మొత్తం ఐదు ఎకరాల విస్తీర్ణంలో 480 ప్లాట్ల నిర్మాణానికి కేటాయించిన ఈ భూమి భౌగోళిక పరిస్థితులను ఆమె సమీక్షించారు.

?ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి కేటాయించిన ఈ స్థలం అనుకూలతతో పాటు భవిష్యత్తులో ఇక్కడ చేపట్టబోయే నిర్మాణ ప్రణాళికలు, నివాసితులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, అంతర్గత రహదారులు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలను కలెక్టర్ అధికారులతో కలిసి ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఇళ్లు పొందేందుకు అర్హులైన పేద కుటుంబాల నుంచి ప్రస్తుతం మీ–సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల సమర్పణకు డిసెంబర్ 5వ తేదీ చివరి గడువు అని స్పష్టం చేశారు. అర్హులైన ఇళ్లులేని



బి.పి.ఎల్ కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గడువు లోపు మీ–సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, హౌసింగ్ పీడీ ఉపేందర్ రెడ్డి, టూ–బీహెచ్‌కే ఏఈ జె.ఆర్.ఎస్. కుమార్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరాం, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ నాయకుల ఐక్యవేదిక మల్లంపల్లి మండల అధ్యక్షుడిగా మెరుగు రాజు

- ఉద్యమాలే ఊపిరిగా.. ప్రజా సమస్యలే లక్ష్యంగా మెరుగు రాజు ప్రస్థానం

- విద్యార్థి ఉద్యమాల నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం వరకు..

-నిర్బంధాలు, కేసులు, జైలు జీవితాన్ని ఎదుర్కొన్న ఉద్యమ నాయకుడు

- రైతు, విద్యార్థి, ఆదివాసీ హక్కుల కోసం నిరంతర పోరాటం.. మల్లంపల్లి అభివృద్ధే ప్రధాన లక్ష్యం



మల్లంపల్లి,ములుగు జిల్లా: (విజన్ ఆంధ్ర) నవంబర్ 27 :

తెలంగాణ ఉద్యమ నాయకుల ఐక్యవేదిక మల్లంపల్లి మండల అధ్యక్షుడిగా మెరుగు రాజు ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు రేండ్ల సంతోష్, ఉపాధ్యక్షుడు సన్న గుండ్ల వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో మెరుగు రాజును మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

విద్యార్థి దశ నుంచే సామాజిక చైతన్యం

ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన మెరుగు రాజు జీవిత ప్రస్థానం విద్య, సామాజిక చైతన్యం, విద్యార్థి ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం, ఆదివాసీ హక్కుల ఉద్యమాలు, వ్యవసాయ అనుభవాలతో కొనసాగుతోంది. చిన్ననాటి నుంచే సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుంటూ, ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలను దగ్గరగా పరిశీలించడం ఆయన జీవితంలో భాగమైంది.

మల్లంపల్లిలోని శ్రీ సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన, హన్మకొండలోని కేడీసీ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించారు. తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్న క్రమశిక్షణ, విలువలు, బాధ్యతాయుతమైన జీవన విధానం తన వ్యక్తిత్వ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొంటున్నారు.

యువతను సంఘటితం చేసిన నాయకత్వం

పుట్టిన ఊరు మల్లంపల్లి తనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిందని, గ్రామీణ ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూసిన అనుభవమే తనలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించిందని మెరుగు రాజు తెలిపారు.

యువతను సంఘటితం చేయాలనే లక్ష్యంతో మల్లంపల్లిలో ఇండియన్ లెజెండ్స్ యువజన బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. యువతలో సామాజిక బాధ్యత, ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేశారు.

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర

విద్యార్థి దశలోనే సామాజిక, రాజకీయ చైతన్యం పెంచుకున్న మెరుగు విద్యార్థి వేదిక (ఏఐఏ) వంటి విద్యార్థి సంఘాల ద్వారా ఉద్యమ నాయకుడిగా పనిచేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఆకాంక్షతో నిర్వహించిన అనేక ఉద్యమ కార్యక్రమాల్లో తన సొంత ఖర్చులతో పాల్గొంటూ ఉద్యమానికి అంకితమయ్యారు. ఈ క్రమంలో నిర్బంధాలు, పోలీసు కేసులు, జైలు జీవితాన్ని సైతం ఎదుర్కొన్నారు. ఉద్యమాల కారణంగా తన కుటుంబం కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొందని, అయినప్పటికీ ప్రజా పోరాటాల నుంచి వెనక్కి తగ్గలేదని ఆయన తెలిపారు.

ఆదివాసీ హక్కుల కోసం పోరాటం

ఆదివాసీ, గిరిజన సమాజాల జీవన పరిస్థితులు, భూమి, అటవీ హక్కులు, జీవనోపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై మెరుగు రాజు ప్రత్యేక దృష్టి సారించారు. ఆదివాసీ హక్కుల కోసం జరిగిన పోరాటాల్లో భాగస్వామిగా పనిచేస్తూ అనేక కష్టాలు, నిర్బంధాలు, కేసులను ఎదుర్కొన్నారు.

ఉద్యమ జీవితంలో ఎదురైన అనుభవాలు ప్రజల సమస్యలను అర్థం చేసుకునే దృష్టిని, సమాజంలోని అసమానతలను ప్రశ్నించే ధైర్యాన్ని ఇచ్చాయని ఆయన అభిప్రాయపడుతున్నారు.

రైతు జీవితంతో రైతుల సమస్యలపై అవగాహన

ప్రస్తుతం వ్యవసాయ రంగంలో తనకున్న అనుభవంతో రైతు జీవితాన్ని కొనసాగిస్తున్న మెరుగు రాజు, రైతులు ఎదుర్కొంటున్న విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ వంటి సమస్యలను దగ్గరగా గమనిస్తున్నారు.

రైతు కష్టం తెలిసిన వ్యక్తిగా రైతుల సమస్యలపై నిరంతరం స్పందించాల్సిన బాధ్యత తనపై ఉందని భావిస్తున్నారు. రైతుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

మల్లంపల్లి మండల అభివృద్ధే లక్ష్యం

ప్రస్తుతం బీఆర్ఎస్ రాజకీయ వేదికలో కొనసాగుతున్న మెరుగు రాజు, తన గత ఉద్యమ అనుభవాలను ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.



రైతులకు అవసరమైన సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలని కోరుతున్నారు.

మండలంగా ఏర్పడినప్పటికీ ప్రజలకు ఇంకా అనేక సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రజల పక్షాన ప్రశ్నించే నాయకుడిగా..

"ఉద్యమం అంటే కేవలం నినాదాలు చేయడం కాదు.. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రశ్నించడం, ప్రజల పక్షాన నిలబడటమే నిజమైన ఉద్యమం" అని మెరుగు రాజు పేర్కొన్నారు.

తన జీవితంలో ఎన్నో రాజకీయ, సామాజిక దశలు ఎదురైనా ప్రజల సమస్యలపై స్పందించడం, రైతులు, విద్యార్థులు, ఆదివాసులు, సామాన్య ప్రజల హక్కుల కోసం పనిచేయడం అనే ప్రాథమిక లక్ష్యం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

మల్లంపల్లి మట్టి నేర్పిన జీవితం.. ఉద్యమాలు నేర్పిన పోరాటం

మల్లంపల్లి మట్టి తనకు జీవితం నేర్పిందని, తల్లిదండ్రులు విలువలు నేర్పారని, గురువులు జ్ఞానం అందించారని, ఉద్యమాలు పోరాట పటిమను నేర్పాయని, రైతు జీవితం ప్రజల కష్టాలను అర్థం చేసుకునే అనుభవాన్ని ఇచ్చిందని మెరుగు రాజు పేర్కొన్నారు.

ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలను ప్రశ్నిస్తూ, మల్లంపల్లి అభివృద్ధి మరియు సామాజిక న్యాయం కోసం తన వంతు కృషిని కొనసాగించడమే తన భవిష్యత్ లక్ష్యమని వెల్లడించారు.

ఉద్యమ నాయకుల అభినందనలు

తెలంగాణ ఉద్యమ నాయకుల ఐక్యవేదిక మల్లంపల్లి మండల అధ్యక్షుడిగా మెరుగు రాజు ఎన్నికైన సందర్భంగా ఉద్యమ నాయకులు గోల్కొండ రాజు, ఎండీ పాషా, బక్కి నాగరాజు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఉద్యమ అనుభవం, ప్రజా సమస్యలపై

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : బాల్య వివాహాల నిర్మూలనకు విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎస్. జూనియర్ కళాశాలలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

బాల్య వివాహాల వల్ల ముఖ్యంగా బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, చిన్న వయస్సులోనే కుటుంబ బాధ్యతలు మీదపడటంతో వారి ఆశయాలు, లక్ష్యాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత అభివృద్ధితో పాటు ఆర్థిక స్వావలంబన సాధించడంపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

ముఖ్యంగా 15 నుంచి 16 ఏళ్లు గల బాలబాలికలకు ఈ వయస్సు జీవితానికి పునాది వేసుకునే కీలక దశ అని, ఈ సమయంలో చిన్నచిన్న ఆకర్షణలు, బహుమతులు, ఇతర వ్యాపకాలతో తమ లక్ష్యాలను విస్మరించకూడదని సూచించారు. వయస్సుకు అనుగుణంగా ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించుకుంటూ చదువు, భవిష్యత్తుపై దృష్టి సారించాలని అన్నారు.

బాల్య వివాహాల కారణంగా బాలికలు చిన్న వయస్సులోనే గర్భం దాల్చితే తల్లి, బిడ్డల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కలెక్టర్ వివరించారు. వివాహం తర్వాత కుటుంబ బాధ్యతలు, పిల్లల సంరక్షణ వంటి బాధ్యతలు పెరగడంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించడం కష్టమవుతుందని తెలిపారు. చట్ట ప్రకారం బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు వివాహానికి కనీస వయస్సు అయినప్పటికీ, ఆ వయస్సు రాగానే వివాహం చేసుకోవాలనే తొందరపడకూడదని సూచించారు. ముందుగా ఉన్నత విద్యను పూర్తి చేసి, ఆర్థికంగా స్వావలంబన సాధించిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని స్పష్టం చేశారు.

ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులు, వైద్యులు, ఉన్నతాధికారులు, సైనికులు వంటి వివిధ రంగాల్లో స్థిరపడాలనే కలలు ఉంటాయని, బాల్య వివాహాలు ఆ కలలను సాకారం చేసుకోవడానికి అడ్డంకిగా మారతాయని అన్నారు. చిన్న వయస్సులోనే వివాహం చేసుకున్న అనేక మంది మహిళలు విద్యను కొనసాగించలేక, ఆర్థిక స్వాతంత్ర్యం



లేక కుటుంబ బాధ్యతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బాలుర సైతం చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

తల్లిదండ్రులకు తమపై నమ్మకం కలిగించే బాధ్యత విద్యార్థులపైనే ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి, మంచి ఉద్యోగాలు సాధిస్తామనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని అన్నారు. పిల్లల ప్రవర్తనపై సమాజం నుంచి వచ్చే ఒత్తిళ్లు, అపోహలు, ఇతరుల మాటలకు భయపడి తల్లిదండ్రులు బాల్య వివాహాల వైపు మొగ్గుచూపే పరిస్థితులు రాకుండా విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అనంతరం డిగ్రీలో చేరే దశలో కొంతమంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, కళాశాలలు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు ఉన్నత విద్యకు పంపించకపోవడం, వివాహ ఒత్తిళ్లు ఇందుకు ప్రధాన కారణాలవుతున్నాయని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత విద్యను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లాలో బాల్య వివాహం నుంచి బయటపడి విద్యను కొనసాగిస్తున్న ఓ బాలిక ఉదంతాన్ని కలెక్టర్ వివరించారు. తనకు బాల్య వివాహం జరిపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని గుర్తించిన ఆ బాలిక చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేసి సమాచారం అందించిందన్నారు. వెంటనే స్పందించిన అధికారులు ఆమెను రక్షించి బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారని తెలిపారు. అనంతరం ఆ బాలిక పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతోందని పేర్కొన్నారు. బాల్య వివాహాన్ని ధైర్యంగా ఎదుర్కొని విద్యను కొనసాగిస్తున్న ఆ బాలిక ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తోందని అన్నారు.

ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే భయపడకుండా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన బాలికల బాధ్యత మాత్రమే కాదని, బాలురకు కూడా సమాన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళమెత్తాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని ప్రోత్సహించకూడదని పిలుపునిచ్చారు.

విద్యార్థులు ఖాళీ సమయాన్ని సామాజిక మాధ్యమాలు, ఇతర వ్యర్థ వ్యాపకాలతో వృథా చేయకుండా పుస్తక పఠనం, క్రీడలు, శారీరక వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లకు కేటాయించాలని సూచించారు. మంచి స్నేహితులను ఎంచుకుని చెడు సాంగత్యానికి దూరంగా ఉండాలని, ఆలోచనలను నియంత్రించుకుంటూ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు.

ప్రస్తుతం విద్యార్థులు తీసుకునే నిర్ణయాలే రాబోయే 50 ఏళ్ల జీవితాన్ని ప్రభావితం చేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కీలకమైన వయస్సులో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పెద్దలు తమ అనుభవాల ఆధారంగా ఇచ్చే సూచనలను నిర్లక్ష్యం చేయకుండా, వాటి వెనుక ఉన్న ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలకు పూర్తిగా దూరంగా ఉంటూ, విద్యకు ప్రాధాన్యతనిచ్చి ఉన్నత స్థాయికి ఎదిగి మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఇందిరా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరసింహులు, ఎం.వి.ఎస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజలాపూర్ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి గంప శ్రీనివాస్ విస్తృత పర్యటన

- అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై క్షేత్రస్థాయి పరిశీలన

- పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

మహబూబ్‌నగర్ : మూసాపేట మండలం నిజలాపూర్ గ్రామంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ ఎం పి డి.ఓ కృష్ణయ్య తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రభుత్వ సేవల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

గ్రామ పంచాయతీలో సమీక్ష

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

మొదట గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డు సభ్యులతో గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులందరినీ గుర్తించి ఇందిరా కుటుంబ జీవిత భీమా పథకం (×ఖజీద్రీ) నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన ఏ ఒక్కరూ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా పూర్తిస్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు.

గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగునీరు సరిపడా అందుతున్నట్లు పరిశీలనలో గుర్తించారు. సుమారు 4,500 నుంచి 5,000 జనాభా కలిగిన నిజాల్‌పూర్ గ్రామంలో ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని పల్లె దవాఖాన ఏర్పాటు చేయాలని,



అలాగే గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ప్రత్యేక అధికారి సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార నాణ్యత పరిశీలన

అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న సరుకుల నిల్వలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు కేంద్రం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనంపై తనిఖీ

గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాన్ని, విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నాణ్యతను కూడా తనిఖీ చేశారు.

అనంతరం ప్రీ-ప్రైమరీ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, చిన్నారుల హాజరును పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి అభ్యసన కార్యకలాపాలను పరిశీలించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ప్రధానోపాధ్యాయులు కోరగా, సంబంధిత అంశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు, విద్యా, వైద్య, మౌలిక సదుపాయాల పరిస్థితులను స్వయంగా పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రత్యేక అధికారి సూచించారు.

ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పి.వి. ద్వయం జీవనరేఖలు గ్రంథావిష్కరణ హైదరాబాద్‌లో ఘనంగా కార్యక్రమం..

- ముఖ్య అతిథిగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబర్ 27: భారత మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు (పి.వి.) జీవిత విశేషాలు, ఆయనతో ముడిపడిన అనుబంధాలను ప్రతిబింబించేలా పి.వి. మనోహరరావు రచించిన లి"పి.వి. ద్వయం -- జీవనరేఖలు"లి గ్రంథావిష్కరణ కార్యక్రమం గురువారం రాత్రి హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. పి.వి.యమ్. ఫౌండేషన్ సర్వార్థ సంక్షేమ సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లోని అవనిగడ్డ శాసనసభ్యులు, మాజీ ఉపసభాపతి శ్రీ మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజు విచ్చేశారు. వీరిద్దరూ కలిసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, శ్రీ మరుమాముల దత్తాత్రేయ శర్మ, డాక్టర్ బి. జయరాములు, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ సంగనభట్ల నర్సయ్య, డాక్టర్ లలితావాణి పాల్గొన్నారు. అలాగే ఫౌండేషన్ ట్రస్టీలు పి.వి. మదన్ మోహన్, డాక్టర్ వి.వి. రామారావు, పి.వి. రాజమోహన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత రాజకీయ చరిత్రలో విశిష్ట



స్థానాన్ని సంపాదించిన పి.వి. నరసింహారావు జీవిత విశేషాలను, ఆయన వ్యక్తిత్వంలోని విభిన్న కోణాలను గ్రంథ రూపంలో అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. పి.వి. జీవితానికి సంబంధించిన అంశాలను అక్షరబద్ధం చేసిన ఈ గ్రంథం పాఠకులకు ఆయన జీవన ప్రస్థానాన్ని మరింత దగ్గరగా పరిచయం చేయనుంది. పి.వి. వంటి బహుముఖ ప్రజ్ఞాశాలి జీవిత విశేషాలను గ్రంథాల రూపంలో భవిష్యత్ తరాలకు అందించడం ద్వారా ఆయన సేవలు, ఆలోచనలు, వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

జ్ఞాపకాలను పంచుకున్న సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు, ఉప్పలపాటి ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, ఫార్మా కన్సల్టెంట్ ఉప్పలపాటి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. తామిద్దరూ ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న రోజుల్లో పి.వి. నరసింహారావుతో తమకు ఏర్పడిన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దివంగత ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్వగ్రామమైన వినోదరాయునిపాలెంలో జరిగిన ప్రకాశం పంతులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి హోదాలో పి.వి. నరసింహారావు ఒంగోలు నుంచి రోడ్డు మార్గాన వెళుతున్నారని వారు తెలిపారు. ఆ సమయంలో తామందరం పాఠశాల ఎదుట నిలబడి పి.వి. నరసింహారావుకు ఘన స్వాగతం పలికిన సందర్భాన్ని నేటికీ మరువలేకపోతున్నామని పేర్కొన్నారు. విద్యార్థి దశలో చూసిన ఆ మహనీయుడి జ్ఞాపకం తమ మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని వారు భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు.

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తు, ఆరోగ్యం దెబ్బతింటాయి,

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) బాల్య వివాహాలను అరికట్టేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు.

అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బాల్య వివాహాలు నిషేధించాలని పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించడమే కాకుండా, వారి ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికలు చిన్న వయస్సులోనే అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాల నివారణలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని, ఆడపిల్లలకు ఉన్నత విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి,వ్యవసాయ అధికారి దేవకుమార్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్టు పంతంగి రాంబాబుకు కీర్తి పురస్కారం

'జనరంజక విజ్ఞానం' ప్రక్రియలో నాగసూరి గౌరమ్మ సంజీవయ్య పురస్కారం ప్రదానం

హైదరాబాద్ (నాంపల్లి), నవంబర్ 27: ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పంతంగి రాంబాబు కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్ డాక్టర్ ఎన్టీఆర్ కళామందిరంలో గురువారం సాయంత్రం నిర్వహించిన కీర్తి పురస్కారాల ప్రధానోత్సవంలో ఆయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. 'జనరంజక విజ్ఞానం' ప్రక్రియలో నాగసూరి గౌరమ్మ సంజీవయ్య పురస్కారాన్ని పంతంగి రాంబాబు అందుకున్నారు. తెలుగు జర్నలిజం రంగంలో విశేష అనుభవం కలిగిన ఆయనకు ఈ పురస్కారం లభించడం పట్ల సహచర జర్నలిస్టులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేదికపై పంతంగి రాంబాబును సహచర సీనియర్ జర్నలిస్టులు టీఎస్ ప్రకాష్, అమరయ్య, నిమ్మరాజు చలపతిరావు, అక్బర్ పాషా, జ్యోతి శ్రీ, పరందామరాజు, ఉప్పలపాటి శ్రీనివాసమూర్తి ఘనంగా సత్కరించి అభినందించారు. పురస్కారం అందుకున్న రాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన జర్నలిజం రంగంలో చేసిన కృషిని గుర్తు



చేసుకున్నారు. పత్రికా రంగంలో అనుభవం, ప్రజలకు విజ్ఞానాన్ని అందించే రచనా ప్రక్రియ, సమాజానికి ఉపయోగపడే సమాచారాన్ని జనరంజకంగా అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది. ఈ నేపథ్యంలో 'జనరంజక విజ్ఞానం' ప్రక్రియలో పంతంగి రాంబాబుకు పురస్కారం అందించడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. సీనియర్ జర్నలిస్టుగా పంతంగి రాంబాబు సాధించిన ఈ గౌరవం పట్ల ఆయన మిత్రులు, సహచరులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం ఆయన వృత్తి జీవితంలో మరో మైలురాయిగా నిలిచింది.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఎస్.బి.ఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : మహిళలు శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను వినియోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఆర్థిక స్వావలంబన సాధించి జీవితంలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.

శుక్రవారం బండమీదిపల్లిలోని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (=ాజు×)ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంస్థలో ఎంబ్రాయిడరీ, మగ్గం పనుల్లో శిక్షణ పొందుతున్న మహిళా అభ్యర్థులతో మాట్లాడి శిక్షణ వివరాలు, అందిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను వినియోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. అనంతరం సంస్థలోని వంటశాలను పరిశీలించి, శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళలకు ఉపాధి కల్పించే దిశగా అవసరమైన



ప్రోత్సాహం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ ఆర్.ఎస్.ఈ.టి.ఐ డైరెక్టర్ పి. ప్రభాకర్, కోఆర్డినేటర్లు చరణ్, రవి, శిక్షకురాలు సుకన్య, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ ఆదేశాలతో

మహిళకు పునరావాసం

- రోడ్డు పక్కన నివసిస్తున్న మహిళను రక్షించి సతేశ్వర ఆశ్రమానికి తరలింపు



మహబూబ్‌నగర్ పాత పాలమూరులో గత రెండు నెలలుగా రోడ్డు పక్కన నివసిస్తున్న మహిళకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం పునరావాసం కల్పించింది. అధికారుల బృందం ఆమెను రక్షించి, సురక్షిత వసతి, సంరక్షణ అందించేందుకు జడ్చర్లలోని సతేశ్వర ఆశ్రమానికి తరలించింది.

పాత పాలమూరులోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో సదరు మహిళ తన సోదరుడితో కలిసి రోడ్డు పక్కన నివసిస్తున్న విషయాన్ని అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు గుర్తించారు. ఆమె దీనస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తగిన సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

ఈ దరఖాస్తుపై స్పందించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు స్పందించి మహిళను జడ్చర్లలోని సతేశ్వర ఆశ్రమానికి తరలించి పునరావాసం కల్పించారు.



ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలిచి, వారికి సురక్షితమైన వసతి, సంరక్షణతో పాటు అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

చౌటకూర్ మండలంలో 34 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రూ.11.2200 లక్షల ఆర్థిక సాయం అందజేత.. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం

చౌటకూర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మొత్తం రూ.11,22,000 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనివ్వనుంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో మంజూరైన ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 34 మంది లబ్ధిదారులకు రూ. 11.22 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్సలు చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పులపాలవుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వారికి కొంత ఊరటనిస్తుందని



పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం అందేలా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచులు పార్కల రాంరెడ్డి, మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, సంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నందికంటి రామచంద్రారెడ్డి, గీతా రమేష్, రాజశేఖర్, సంధ్యారాణి, మల్లికార్జున గౌడ్, రేణుక బాలరాజ్, మల్లేశం, అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వర్కల్ రమేష్, వెండికోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు, మండల యువజన సంఘం అధ్యక్షుడు సుధాకర్, కొర్పోల్ గ్రామ అధ్యక్షుడు సార సంజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు బాలు, గోరేమియా, చక్రపాణి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన ఇంచార్జ్ బీఎం సందీప్ కుమార్‌ను కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన ఇంచార్జ్ బీఎం సందీప్ కుమార్‌ను శుక్రవారం మధ్యాహ్నం గాంధీభవన్‌లో టీపీసీసీ ప్రతినిధి చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన పార్టీ ఇంచార్జ్ బీఎం సందీప్ కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎం సందీప్ కుమార్ మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో కృషి చేస్తామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో కోహెడలో నూతనంగా నిర్మించనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రాధాన్యత, విశేషాలను పార్టీ ఇంచార్జ్ బీఎం సందీప్ కుమార్‌కు వివరించారు. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తయితే



రైతులకు, వ్యాపారులకు ఎంతో ప్రయోజనం చేకూరడంతో పాటు ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలి: అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద జిల్లాలో నమోదైన దరఖాస్తుల పరిశీలన, ధృవీకరణ, తదుపరి ప్రక్రియలను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో మహబూబ్‌నగర్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వెబెక్స్ ద్వారా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ పథకానికి సంబంధించి మీ సేవా పోర్టల్‌లో నవంబర్ 27వ తేదీ సాయంత్రం 5.25 గంటల వరకు నమోదైన వివరాల ప్రకారం జిల్లాలో మొత్తం 61,445 దరఖాస్తులు నమోదయ్యాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రస్తుతం 14వ స్థానంలో ఉందని, ఈ స్థానాన్ని మెరుగుపరుచుకుని అగ్రస్థానానికి చేరుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో నమోదైన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారుల వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలను ధృవీకరించాలని సూచించారు. మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పరిశీలన, ధృవీకరణలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రోజువారీ పురోగతిని సమీక్షించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో నమోదైన దరఖాస్తుల ప్రక్రియను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి పెండింగ్‌ను తగ్గించాలని సూచించారు.

దరఖాస్తుల ప్రాసెసింగ్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను గుర్తించి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లో అధికారుల మధ్య సమన్వయం పెంచి, ప్రతిరోజూ సాధించిన పురోగతిని సమీక్షించాలని పేర్కొన్నారు. సమీక్ష సమావేశానికి మండలాలు, పట్టణ స్థానిక సంస్థల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ధృవీకరణ, ప్రాసెసింగ్ పూర్తయినవి, పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలతో అధికారులు హాజరుకావాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి అగ్రస్థానాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ బాల్య వివాహాలు దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

మెదక్, నవంబర్ 27:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలో "అంతర్జాతీయ బాల్య వివాహాలు,బలవంతపు వివాహాల నిర్మూలన దినోత్సవం" పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రుబీనా ఫాతిమా మాట్లాడుతూ బాల్య వివాహం అనేది పిల్లల బాల్యాన్ని,విద్యను, ఆరోగ్యాన్ని,భవిష్యత్తును ప్రభావితం చేసే ఒక సామాజిక సమస్య అని, ప్రతి బాలబాలికకు చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కు మరియు తమ భవిష్యత్తును నిర్మించుకునే హక్కు ఉందన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు,మెదక్ పట్టణ సీఐ మహేష్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం చీఫ్ కరుణాకర్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్లైమేట్ కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించిన సి.ఎం.

హైదరాబాద్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : నదీ పరివాహక ప్రాంతాల్లోనే నాగరికత అభివృద్ధి చెంది ఉందని సీఎం అన్నారు.

సహజ వనరులను చెరబట్టి విధ్వంసం చేస్తే వచ్చే పరిణామాలే సునామీలు, కరువు వంటి ప్రకృతి విపత్తులు.క్లైమేట్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సీఎం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సూచించినట్లు వివరించారు.

సమతుల్యత పాటించకపోతే భవిష్యత్ తరాలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన అన్నారు.

పెట్టుబడుల సదస్సుతో పాటు పర్యావరణానికి కూడా మేము సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ రెండింటినీ సమతుల్యం చేయాలని భావించాం. శ్రీశ్రీ రవిశంకర్, వాటర్‌మన్ రాజేంద్ర సింగ్‌తో పాటు పర్యావరణవేత్తల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని అనుకున్నాం. పెట్టుబడుల ఆకర్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం సలహాలు, సూచనలు స్వీకరించాలనుకున్నాం.

వచ్చిన సలహాలు, సూచనలతో ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నాం.

పెట్టుబడుల కోసమే ఈ సదస్సును నిర్వహించడం లేదు.

పర్యావరణ పరిరక్షణ కోసం అనుభవజ్ఞులతో చర్చించి ఒక విధానాన్ని రూపొందించడానికే ఈ కాన్‌క్లేవ్‌ను ఏర్పాటు చేశాం.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. పెట్టుబడులతో పాటు ప్రకృతి పరిరక్షణ విషయంలోనూ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. 100 ఏళ్ల క్రితం కొమురం భీం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జల్, జమీన్, జంగల్ కోసం పోరాటం చేశారు. జల్, జమీన్, జంగల్ కోసం త్యాగాలు చేసిన చరిత్ర మనది. రేచర్ల రుద్రదేవుడు, రాణి రుద్రమదేవి వరంగల్‌లో అనేక చెరువులను తవ్వించారు. రామప్ప, పాకాల వంటి చెరువులు మేము ఎవరి నుంచి నకలు చేయాల్సిన అవసరం లేదు. గుజరాత్ మోడల్‌ను కాపీ చేయాల్సిన అవసరం లేదు.

మన చరిత్ర నుంచే స్ఫూర్తి పొందుతున్నాం.

మహమ్మద్ బిన్ ఖిల్జీని రేచర్ల రుద్రదేవుడు మూడుసార్లు ఓడించారు.

కాకతీయుల కాలంలో గొలుసుకట్టు చెరువులను నిర్మించారు.

తెలంగాణది చెరువుల చరిత్ర.



అనేక చెరువులు కాలక్రమేణా కనుమరుగయ్యాయి.

చెరువుల పరిరక్షణ కోసం హైడ్రాను ఏర్పాటు చేశాం. కబ్జాదారుల నుంచే కాకుండా కోర్టుల నుంచి కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

ధనవంతులు తమ ఇళ్ల నిర్మాణాల కోసం, ఫంక్షన్ హాళ్ల కోసం చెరువులను ఆక్రమించారు.

ఇప్పుడు బతుకమ్మ కుంట దగ్గర బతుకమ్మ ఆడుతున్నారు.

హైటెక్ సిటీ దగ్గర తమ్మిడికుంట చెరువును పరిరక్షించాం.

ఈ చెరువును ఆక్రమించిన వారి నుంచి స్థలాన్ని ఖాళీ చేయించాం. దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరిగింది.

చెరువులను ఆక్రమించడం వల్ల వరద నీరు వెళ్లడానికి దారి లేక కాలనీల్లోకి ప్రవేశించి ముంచెత్తుతోంది. ఈ విషయంలో పేదలకు ఎలాంటి అన్యాయం జరగనివ్వడం లేదు.

నష్టపోయిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.

మూసీ నది గర్భంలో నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాం. మూసీ నది గర్భంలో మురికికూపంలో జీవిస్తూ, కనీసం జీవించలేని స్థితిలో కొందరు ఉన్నారు.

భవిష్యత్తులో అత్యంత సుందరమైన మూసీ నదిని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

జోగిపేట ఎస్సీ బాలికల హాస్టల్ నిర్వహణపై బీజేపీ నేతల ఆగ్రహం

చౌటకూర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):- జోగిపేటలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన నేపథ్యంలో బీజేపీ నాయకులు హాస్టల్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాలు, హాస్టల్ నిర్వహణపై వార్డెన్‌తో పాటు సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి చంటి ప్రభు, నాయకులు గాజుల అనిల్, మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్ తదితరులు హాస్టల్ వార్డెన్ సబిత, వంట మనిషి అనురాధతో మాట్లాడారు. హాస్టల్‌లో పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చిన సోషల్ వెల్ఫేర్ అధికారులను కూడా కలిసి వివరాలు తెలుసుకున్నారు.హాస్టల్‌లో సుమారు 80 మంది విద్యార్థినులు ఉంటుండగా, వంట చేయడానికి కేవలం ఒకే ఒక్క కుక్ ఉండటంపై బీజేపీ నాయకులు ప్రశ్నించారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా వంటగది లేకపోవడం, వసతి గృహంలో సరైన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న ఈ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని, వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు లీకవుతోందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థినులు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని పేర్కొన్నారు. సుమారు 50 మంది విద్యార్థినులకు మాత్రమే సరిపోయే నాలుగు ఇరుకు గదుల్లో 80



మంది విద్యార్థినులు ఉండాల్సి వస్తోందని, ఒక్కో గదిలో 25 నుంచి 30 మంది వరకు ఉంటున్నారని తెలిపారు. అంతేకాకుండా మొత్తం విద్యార్థినులకు కేవలం నాలుగు బాత్రూమ్‌లు మాత్రమే ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చంటి ప్రభు మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి, రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ బాలికల హాస్టల్‌కు కనీస సౌకర్యాలు, సొంత భవనం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదన్నారు.మంత్రి దామోదర

- శిథిలావస్థకు చేరిన భవనం.. విద్యార్థినులకు కనీస సౌకర్యాలు కరువు

- తక్షణమే నూతన భవనం నిర్మించి, నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్

రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో ఎస్సీ బాలికల హాస్టల్ ఇలాంటి పరిస్థితుల్లో కొనసాగడం బాధాకరమని అన్నారు. పెద్ద పెద్ద భవనాలు, ఆర్భాటపు నిర్మాణాలకే పరిమితం కాకుండా విద్యార్థినుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వెంటనే నూతన హాస్టల్ భవనాన్ని నిర్మించాలని, విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, తగిన వసతి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని బీజేపీ తరఫున డిమాండ్ చేశారు. విద్యార్థినులు మళ్లీ ఇలాంటి ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, హాస్టల్ నిర్వహణపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు చంటి ప్రభు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు గాజుల అనిల్, దళిత మోర్చా నాయకుడు నర్సింలు, జిల్లా నాయకుడు పులుగు గోపాల్, ఓబీసీ మోర్చా అందోల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాగేష్, మాజీ రాష్ట్ర నాయకుడు ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ డాటా పై ఎం ఎల్ హెచ్ పి లకు డీఎంహెచ్వో సమీక్ష

నిజామాబాద్ నవంబర్27:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని నిజామాబాద్ డివిజన్ మీన్లా లకు ఆన్లైన్ డాటా నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి హాజరైన డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ , ఈ మీటింగ్ నకు హాజరైన టువంటి మీన్లా లందరికీ కూడా చాలా విషయాలపైన పలు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఆన్లైన్ అప్డేషన్స్ ఏవైతున్నాయో ప్రతిరోజు అప్డేషన్ చేయాలని, ఏ ఏన్ఏంసూ, ఆశాసూ, మీన్లా అందరూ కోర్డినేషన్ తో పనిచేయాలని, ఎంసిహెచూ, ఎన్సిడీ ,టీబీ సంబంధించినటువంటి ప్రోగ్రామ్స్ అన్ని ప్రతిరోజు మానిటర్ చేస్తూ ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా చూడాలని తెలియజేశారు. అలాగే ప్రతి లబ్ధిదారు ఎవరైతే ప్రజలు ఉన్నారో వారికందరికీ సరైనటువంటి సేవలు అందించాలని తెలియజేశారు. ముఖ్యంగా ఎంసిహెచ్ యాక్టివిటీస్లో భాగంగా ఏడు మరియు తొమ్మిది నెలల ఉన్నటువంటి హై రిస్క్ ఏ ఏన్సీసూ మరియు ఈడీడీలపైన ఫోకస్ పెట్టి ప్రతి ఒక్కరు కూడా వాళ్లందరినీ మానిటరింగ్ చేయాలని తెలియజేశారు. అట్లనే బర్త్ జరిగినటువంటి లో బర్త్ వెయిట్ బేబీస్, ప్రీమేచ్యూర్ బేబీస్, అబ్జర్వేషన్, అవన్నీ చేస్తూ వాటికి సంబంధించినటువంటి డిటైల్స్ ప్రతి ఒక్కరి దగ్గర తెలిసుకోవాలని తెలియ చేశారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలను మానిటరింగ్ చేయాలి. తర్వాత ఎ×+ఎజు= ఇన్స్టిట్యూట్షన్స్కు ఎప్పుడైనా అవసరం ఉన్నప్పుడు



హై రిస్క్ ఏన్సీస్ని కంపల్సరీ, కాంప్లికేషన్స్ ఉంటే ఎ×+ఎజు= ఇన్స్టిట్యూట్షన్ రిఫర్ చేయాలి. తర్వాత ఈసీ కపుల్ రిజిస్టర్ అప్డేషన్ ఉండాలి, తర్వాత పర్మనెంట్ మెథడ్స్, టెంపరరీ మెథడ్స్ పైన అవగాహన కలిగిస్తూ ఉండాలి, ఎల్ఎంపీ రిజిస్టర్ ప్రతిరోజు కూడా అబ్జర్వేషన్ చేస్తూ ఉండాలి, ఎర్లీ ఏ ఏన్సీ నమోదు పక్కాగా 100% ఉండాలని తెలియజేశారు. అనిమియా కేసెస్ పైన ప్రతి ఒక్కరు కూడా ఫోకస్ పెట్టుతూ ఉండాలి, ఎంసిహెచ్ పోర్టల్లో ఉన్నటువంటి ఆన్లైన్ అప్డేషన్స్ అన్నీ కూడా ఏ ఏన్ఏం దగ్గర ఉన్నాయో అన్ని కూడా ఎమ్మెల్హేస్పీలందరూ ప్రతిరోజు వెరిఫై చేయాలి, ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్స్ అందరికీ చూడాలి, ప్రతి ఏ ఏన్సీకి, ఏ ఏన్సీ టూ, త్రీ, ఫోర్, ఏవైతే చెకప్స్ ఉన్నాయో అవన్నీ కూడా ప్రతి దగ్గర జరిగేలచూడాలని తెలియజేశారు. డెలివరీకి ముందే బర్త్ ప్లానింగ్ కంపల్సరీ డిసైడ్ చేయాలి వాళ్లని ఏ విధంగా బర్త్ ప్లానింగ్కు డిసైడ్ చేసినా అక్కడికి తప్పకుండా పంపాలని తెలియజేశారు. తర్వాత ఎక్స్పైరీడ్ డ్రగ్స్ ఎక్కడ కూడా ఆమ్ సెంటర్లందు ఇక్కడ కూడా ఉండకుండా చూసుకోవాలని, మూడు నెలల కంటే ముందు ఎక్స్పైరీడ్ డ్రగ్స్ ఎవైతున్నాయో అవన్నీ కూడా తొందరగా అందరికీ అందజేస్తట్టు చూడాలని తెలియజేశారు. ప్రతి ఆమ్ సెంటర్ నందు ఏవైతే టెస్ట్ కిట్స్ ఉన్నాయో, ఆర్డీటీ కిట్స్, అవన్నీ కూడా అవైలబుల్ ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా డెంగూ ఆర్డీటీ కిట్స్, మలేరియా ఆర్డీటీ కిట్స్, హెచ్ఐవీ కిట్స్, తర్వాత ప్రెగ్నెన్సీ కిట్స్, తర్వాత సిఫిలిస్ కిట్స్, హెబియెస్ ఏజీ కిట్స్ మొదలైనటువంటి అన్ని కిట్స్ కూడా ఏవైతే ఆమ్ సెంటర్కు సప్లై అవుతున్నాయో అవన్నీ కూడా అవైలబుల్ ఉండాలి చెప్పారు. తర్వాత ప్రతి ఒక్క ఎమ్మెల్హేస్పీ కూడా యూఐపి కార్డ్ మీద అవగాహన కలిగుండాలి, ఎంసిపి కార్డ్ మీద, తర్వాత డైలీ అబ్ట్రాక్ట్ ప్రతిది కూడా డైలీ అబ్ట్రాక్ట్ తియ్యాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిజాంబాద్ డివిజన్ ఉపవైద్యాధికారి డాక్టర్ సికందర్ నాయక్, పి ఓ డి టి డాక్టర్ అంజన, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, వివిధ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల నుండి ఎంఎల్హెచ్పిలు, హెచ్ ఈ ఓ గోవర్ధన్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



దండేపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : దండేపల్లి మండలంలోని మామిడిపల్లి జెడ్పీ ఎస్ ఎస్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఏల్తపు వైష్ణవిశ్రీనివాస్, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల సౌకర్యాలను పరిశీలించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్య బోధన పై అడిగి తెలుసుకొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉపాధ్యాయులు విద్యా బోధన తీరును ప్రశంసించారు.

ఘనంగా యువనేత మందుల సూర్య కిరణ్ జన్మదిన వేడుకలు

- ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలి

- ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బీఎం సందీప్

విజన్ ఆంధ్ర (27) హైదరాబాద్ : రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, యువనేత మందుల సూర్య కిరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బీఎం సందీప్, మందుల సూర్య కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజాసేవలో మరింత చురుకుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు, అనంతరం మందుల సూర్య కిరణ్ మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బీఎం సందీప్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ప్రతి ఒక్కరూ చూపిన ప్రేమాభిమానాలు, అందించిన ఆశీస్సులు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు, భవిష్యత్తులోనూ ప్రజాసేవకు అంకితమై ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు



నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో మాస్టర్ ఓరేటర్ సీజన్-7 గ్రాండ్ ఫినాలే



నిజామాబాద్, నవంబర్ 27:(విజన్ ఆంధ్ర) విద్యార్థుల్లో వాక్చాతుర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, నిజామాబాద్ జోన్ ఆధ్వర్యంలో మాస్టర్ ఓరేటర్ సీజన్--7 గ్రాండ్ ఫినాలే కార్యక్రమాన్ని శుక్రవారం అంబేద్కర్ భవన్‌లో ఘనంగా



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణ గ్రూప్ ప్రతినిధి పి. రామాదేవి ముఖ్య అతిథిగా, జనరల్ మేనేజర్ కె. గోపాల్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. అలాగే నిజామాబాద్ మండల విద్యాశాఖ అధికారి దివావత్ శంకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోనల్ ఎజిఎం సూర్యవంశి శివాజీ మాట్లాడుతూ విద్యానంన్థల అభివృద్ధిలో పబ్లిక్ రిలేషన్స్ (ప్రజా నంబంధాలు) కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులతో నిరంతర సత్సంబంధాలు, సమర్థవంతమైన సమాచార మార్పిడి, వారి అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పాఠశాలపై విశ్వాసం, నమ్మకం మరింత బలపడతాయని తెలిపారు. పాఠశాల మరియు తల్లిదండ్రుల మధ్య సమన్వయం, స్థానిక సమాజంతో సత్సంబంధాలు, విద్యార్థుల విజయాలను ప్రజలకు చేరవేయడం ద్వారా సంస్థకు మంచి గుర్తింపు, సానుకూల ప్రతిష్ఠ ఏర్పడతాయని వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి సిబ్బంది సంస్థకు ప్రతినిధిగా వ్యవహరిస్తూ వృత్తిపరమైన నిబద్ధత, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో నారాయణ సంస్థ విలువలను ప్రతిబింబించాలని సూచించారు. విద్యా ప్రమాణాలతో పాటు తల్లిదండ్రుల సంతృప్తి, నమ్మకం సాధించడం కూడా ప్రతి శాఖ ప్రాధాన్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ గ్రాండ్ ఫినాలేలో నారాయణ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వాక్చాతుర్యాన్ని, ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు వివిధ అంశాలపై స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో మాట్లాడి సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం వెంకటరమణ రెడ్డి ,సెంట్రల్ ఆఫీస్ బృందం, ఆర్ అండ్ డి హెడ్‌లు అశోక్ (హై స్కూల్), వనిత (ఈ -ఛాంప్స్), సంగీత (ఈ -కిడ్స్), కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, లైఫ్ స్కిల్స్ టీమ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

బకాయిలు ఉన్న ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, నీటి బిల్లులు పూర్తిగా వసూలు చేయాలి

- కమిషనర్ మహమూద్ షేక్ ఆదేశం
-పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు హెచ్చరిక

తెలంగాణ స్టేట్ బ్యూరో, కల్వకుర్తి, నవంబర్ 27, విజన్ ఆంధ్ర: పట్టణ పరిధిలో బకాయిలు ఉన్న ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మరియు నీటి కుళాయి బిల్లులను పూర్తిగా వసూలు చేయాలని పురపాలక సంఘ కమిషనర్ మహమూద్ షేక్ ఆదేశాలు జారీ చేశారు.

శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లు మరియు బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని బకాయి పన్నుల వసూళ్ల పరిస్థితిని సమీక్షించారు. ఆస్తి పన్నులు పెండింగ్‌లో ఉన్న వారి నుంచి పూర్తిగా వసూలు చేయాలని, అదేవిధంగా నీటి కుళాయి బిల్లులు కూడా వెంటనే వసూలు చేయాలని స్పష్టం చేశారు.

పట్టణ పరిధిలోని వ్యాపారస్తులందరికీ ట్రేడ్ లైసెన్సులు జారీ చేసి, ఫీజులు వసూలు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ప్రతి వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్ తమ పరిధిలో లక్ష్యం ప్రకారం వసూళ్లు పూర్తి చేయాలని, ప్రతిరోజూ పురోగతిని నివేదించాలని సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకంలో రిజిస్ట్రేషన్ చేసుకోండి

అదేవిధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పట్టణ ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ పథకం వల్ల కుటుంబాలకు భద్రత లభిస్తుందని, అర్హులైన వారందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.

పట్టణ ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం సాధ్యమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంతో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ జన్మదిన వేడుకలు

- భైంసాలో పేదలకు అన్నం ప్యాకెట్ల పంపిణీ



భైంసా,నవంబర్ 27 విజన్ ఆంధ్ర: మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి భోంస్లే నారాయణరావు పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని భైంసా పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలు, నిరుపేదలు, అవసరమైన వారికి అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు.జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్ చంద్రే , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య భవనాన్ని పరిశీలించిన డీఎల్‌పీఓ

- గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా సంఘాల కార్యకలాపాలపై ఆరా

నార్నూర్, నవంబర్ 27(విజన్ ఆంధ్ర): మండలంలోని మాన్కాపూర్ గ్రామ పంచాయతీలో మహిళా సమైక్య భవనాన్ని డీఎల్‌పీఓ ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంలోని వసతులు, మహిళా సమైక్య సంఘాల కార్యకలాపాలు, భవన వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. మహిళా సంఘాలు ఐక్యంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించినట్లు తెలిపారు. మహిళా సమైక్య భవనాన్ని సద్వినియోగం చేసుకుంటూ సంఘాల సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోడసం రేణుక నాగారావు, ఏపీఓ సురేందర్ రాథోడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావు, మాజీ ఉపసర్పంచ్ ఆర్ఎస్ రూప్‌దేవ్, జగ్నాక్ భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన రెడ్యానాయక్, కాశయ్య

ఘట్కేసర్, నవంబర్ 27, (విజన్ ఆంధ్ర) : సీఎం రిలీఫ్ ఫండ్ పేదవాళ్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పోచారం మున్సిపాలిటీ మాజీవైస్ చైర్మన్ రెడ్యానాయక్ అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ యశీనంపేట్ గ్రామానికి చెందిన కుశంగల.రూప రాజు ముదిరాజ్ గారికి. రూ.40,500/- సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయింది చెక్కును స్థానిక నాయకులు నర్రి కాశయ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో శాస్త్రి చికిత్సలు జరిగినందున, వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యే మల్లారెడ్డి గారిని సంప్రదించారు. ప్రతి పేద వారికి ఆదుకునే విధంగా పనిచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాంక్షన్ కావడంతో, బిఆర్ఎస్ నాయకుల ద్వారా తమ నివాసానికి వెళ్లి అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం అందజేసినట్లు వెల్లడించారు. పేదవారికి అండగా బిఆర్ఎస్ పనిచేస్తుందని



వెల్లడించారు. కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి పరిష్కరించే విధంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, నర్రి.కాశయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి డిగ్రీ కళాశాల లైబ్రరీకి "సమదర్శిని" పుస్తకాల అందజేత

- పుస్తక పఠనమే జ్ఞానానికి మార్గం
- చరవాణి మాయలో పడొద్దు: ప్రజాకవి కర్నాటి రఘురాములు గౌడ్

కల్వకుర్తి, నవంబర్ 27, విజన్ ఆంధ్ర: ప్రజాకవి, రచయిత కర్నాటి రఘురాములు గౌడ్ రచించిన "సమదర్శిని" పుస్తకాన్ని శుక్రవారం కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీకి అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. శ్రీపాద శార్వాణికి పుస్తక ప్రతులను అందజేసి, విద్యార్థులకు ఉపయోగపడేలా లైబ్రరీలో ఉంచాలని కోరారు.

ఈ సందర్భంగా రఘురాములు గౌడ్ మాట్లాడుతూ, కుల నిర్మూలన, మూఢనమ్మకాలు, మత్తు పదార్థాల వాడకం నిర్మూలన వంటి సమాజానికి అవసరమైన అంశాలను పొందుపరిచి "సమదర్శిని" పుస్తకాన్ని రూపొందించానని తెలిపారు. విద్యార్థులు ఈ పుస్తకాన్ని శ్రద్ధగా చదివి, అందులోని మంచి విషయాలను జీవితంలో ఆచరించాలని సూచించారు.

ప్రస్తుత తరుణంలో విద్యార్థులు చరవాణి మాయలో పడి పుస్తకాలను చదవడం మానేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చరవాణిలో గడిపే సమయాన్ని తగ్గించి, పుస్తకాలను కొనుగోలు చేసి నిరంతరం పఠించడం వల్ల జ్ఞానం పెరుగుతుందని అన్నారు. పుస్తకమే నిజమైన స్నేహితుడని, జీవితంలో సరైన మార్గాన్ని చూపుతుందని



చెప్పారు.

సమాజ మార్పు కోసం నిరంతరం పరితపిస్తున్న రచయిత ఆలోచన విధానాలకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. శ్రీపాద శార్వాణి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పుస్తకాలు విద్యార్థుల్లో చైతన్యం నింపుతాయని, లైబ్రరీకి పుస్తకాలను అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ గౌడ్, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. రాజు, శ్యామ్ కుమార్, చంద్రప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

బోథ్. నవంబర్ 27. విజన్ ఆంధ్ర : విద్యార్థులు పాఠశాల దశ నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోనీ ఆ దిశగా కష్టపడి చదవాలని మోటివేషనల్ స్పీకర్ రమణ గౌడ్ గొడిసెల అన్నారు. సోనాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు, మోటివేషనల్ స్పీకర్ రమణ గౌడ్ గొడిసెల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధన దిశగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి పరీక్షలకు ముందున్న సమయాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, ఎలా చదివితే ఎక్కువ మార్కులు సంపాదించవచ్చు, చదివే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పరీక్ష హాల్ లో పాటించాల్సిన నియమాలను విద్యార్థులకు వివరించారు. పదవ తరగతి పాస్ తర్వాత అందుబాటులో ఉండే కోర్సుల వివరాలతో పాటు, ఉద్యోగ – ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీయూడబ్ల్యూజే

-ఐజేయూ మహాసభలు

- డిసెంబర్ 1న నిర్మల్‌లో జిల్లా మూడో మహాసభలు

బైంసా, నవంబర్ 27:విజన్ ఆంధ్ర : జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) నిర్మల్ జిల్లా మూడో మహాసభలను డిసెంబర్ 1న నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం బైంసా పట్టణంలోని ఐ అండ్ బీ కార్యాలయం వద్ద మహాసభలకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ 1, 2026న నిర్మల్ పట్టణంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో జిల్లా మూడో మహాసభలు ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధన, వృత్తిపరమైన భద్రత తదితర అంశాలపై



మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని పేర్కొన్నారు.

నిర్మల్ జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ ప్రమోద్ రెడ్డి, ఖలీద్‌తో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

అత్యంత పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- డీఆర్డీఓ రాథోడ్ రవీందర్

నార్నూర్, నవంబర్ 27(విజన్ ఆంధ్ర) : మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న అత్యంత పేద, అణగారిన వర్గాల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోందని డీఆర్డీఓ రాథోడ్ రవీందర్ అన్నారు. అల్ట్రా పూర్ గ్రాడ్యుయేషన్ అప్రోచ్ (అత్యంత పేదరికం నుంచి ఆర్థిక స్వావలంబన వైపు) కార్యక్రమం ద్వారా అర్హులైన కుటుంబాలకు సమగ్రంగా చేయూత అందించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.పేద కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, స్థిరమైన జీవనోపాధి పొందేలా అవసరమైన శిక్షణ, ఆర్థిక సహకారం, నిరంతర మార్గదర్శకత్వం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులు, అత్యంత వెనుకబడిన వర్గాలు, మహిళలకు ఆర్థిక అవకాశాలు కల్పించి న్యాయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలన్నారు. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల



ప్రభావాన్ని తట్టుకునేలా స్థిరమైన జీవనోపాధి మార్గాలను అభివృద్ధి చేయాలని సూచించారు. మహిళల భాగస్వామ్యం, ఆర్థిక స్వాతంత్ర్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కుటుంబాల అవసరాలను గుర్తించి, వారికి అనువైన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా బయటపడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పుల్లారావు, కార్యక్రమ ఇన్‌చార్జి సంజీవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరుగకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత



- సర్పంచ్ వాసాల నరేష్

జన్నారం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : బాల్య వివాహాలు జరుగకుండా చూడడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని సర్పంచ్ వాసాల నరేశ్ కోరారు. శుక్రవారం రోజున
జన్నారం మండలంలోని కిష్టపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ వాసాల నరేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.వాణి హాజరై మాట్లాడు తూ బాల్య వివాహాల మూలంగా ఆరోగ్య సమస్యలు ,మానసిక ఒత్తిడి, చదువు మధ్యలో ఆగిపోవడం, ఆర్థిక స్వేచ్ఛ ఉండకపోవడం లాంటి సమస్యలు వస్తాయని బాల్య వివాహాలను జరుగకుండా ప్రతి ఒక్కరు చూడాలని తెలిపారు. ఏక్కడైనా బాల్య వివాహం జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు.
ఈ కారక్రమంలో విద్యాలయం స్పెషల్ అధికారిణి శ్రీవాణి, అంగన్వాడీ ఉపాధ్యాయులు స్వరూప,వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటరి వ్యక్తులకూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వర్తింపజేయాలి

కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో రేషన్ కార్డులో ఒక్కరే సభ్యులుగా ఉన్న పురుషులు, మహిళలకు కూడా అవకాశం కల్పించాలని గ్రామీణ ప్రజలు ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉమ్మడి కుటుంబంలో తల్లిదండ్రులు, పిల్లలు కలిసి ఉన్న సమయంలో పిల్లలకు వివాహాలు జరిగి వేర్వేరు రేషన్ కార్డులు పొందిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రుల్లో ఒకరు మరణించినప్పుడు, వారి రేషన్ కార్డులో ఒక్కరే సభ్యులుగా ఉన్న కారణంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులు కాదని దరఖాస్తుల స్వీకరణ సమయంలో చెబుతున్నట్లు పలువురు వాపోతున్నారు. రేషన్ కార్డులో ఒక్కరే ఉన్న తల్లి లేదా తండ్రికి ఈ



పథకం వర్తించకపోతే, వారి కుటుంబ సభ్యులైన కుమారుడు లేదా కుమార్తెను నామినీగా పేర్కొనే అవకాశం ఎందుకు కల్పించకూడదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వయస్సు పైబడిన వారు, కుటుంబ సభ్యులకు దూరంగా ఒంటరిగా జీవిస్తున్న వారు, భర్త లేదా భార్యను కోల్పోయిన వారు ఈ నిబంధనల కారణంగా బీమా ప్రయోజనానికి దూరమయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమేనని, అలాంటప్పుడు ఒంటరిగా జీవిస్తున్న వారిని కూడా ఈ పథకంలో భాగస్వామ్యం చేయాలని కోరుతున్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అవసరమైన మార్పులు చేసి, రేషన్ కార్డులో ఒక్కరే సభ్యులుగా ఉన్న వారికి కూడా అర్హత కల్పించి, నామినీగా కుమారుడు, కుమార్తె లేదా ఇతర కుటుంబ సభ్యులను నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

అధిక డబ్బులు వసూలు పై చైన్ మిషన్ల పై ఫిర్యాదు



ముధోల్:27నవంబర్:విజన్ ఆంధ్ర : పంటల కోతల పేరుతో రైతు ల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయ కుండా, క్వింటాల్ చొప్పున ఒకే విధమైన ధ రలు నిర్ణయించాలని కోరుతూ సంబంధిత అధికారులకు సామాజిక సేవకుడు, రైతు సాప పండరి వినతిపత్రాలు అందజేశారు.కుబీర్ మండలంలోని సోయాబీన్, మొక్కజొన్న, శనగ, కంది, జొన్న తదితర పంటలను కోసేందుకు రాజస్థాన్, పంజాబ్ ప్రాంతాల నుంచి వస్తున్న చైన్ మిషన్ల యజమానులు రైతుల నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేయడంతో చిన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. చిన్న కుప్పలకు సైతం రూ.2వేల నుంచి రూ.3,000 వరకు డిమాండ్ చేయడం వల్ల రైతులపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశా రు.అదేవిధంగా భారీ వాహనాలను గ్రామాల్లోకి అనుమతించే ముందు ఆర్సీ, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ వంటి అవసరమైన పత్రాలను అధికారు లు పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. దీంతో తహసిల్దార్, ఎంపీడీ వో, ఎంపీఓ అధికారులకు వినతిప త్రాలు అందజేసి, రైతులకు న్యా యం జరిగేల చర్యలు తీసుకోవా లని వినతి పత్రంలో కోరారు.

మృతుడి కుటుంబానికి డీవీజీ ట్రస్ట్ ద్వారా

ఆర్థికసాయం

- అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల అందజేత

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28:ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జయశంకర్ కాలనీకి చెందిన శివకోటి ప్రకాశ్ రావు (67) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వెంటనే స్పందించి స్థానిక నాయకులను బాధిత కుటుంబ సభ్యుల వద్దకు పంపించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం డీవీజీ ట్రస్ట్ ద్వారా రూ.5,000 ఆర్థికసాయాన్ని అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శౌకత్ అలీ మున్నా, ఖలీమ్, మహమ్మద్ రఫీ, కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి

- నార్నె శ్రీనివాసరావు

- భాగ్యనగర్ ఫేజ్-1లో సెవెరేజ్, స్ట్రామ్ వాటర్ లైన్ల పరిశీలన



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28:హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ ఫేజ్-1లో సెవెరేజ్ లైన్లు, స్ట్రామ్ వాటర్ లైన్లు బ్లాక్ కావడంతో ప్రతిరోజూ డ్రైనేజీ పొంగిపొర్లుతూ స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు నార్నె శ్రీనివాసరావు జలమండలి అధికారులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే డ్రైనేజీ లైన్లను శు భ్రం చేయడంతో పాటు బకెట్ క్లీనింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. చిన్న సమస్య అయినా తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, సమస్యలులేని ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్, సిబ్బంది, కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

.... పట్లోళ్ల నాగిరెడ్డి

-పాత కాంగ్రెస్ నాయకులు, పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28:రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కష్టపడి పనిచేయాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా పాత కాంగ్రెస్ నాయకులను గుర్తించి, శక్తి యాప్, డిజిటల్ మెంబర్‌షిప్‌తో పాటు గతంలో రేవంత్ రెడ్డి ఎంపీగా పోటీ చేసిన సమయంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించాలని వేం నరేందర్ రెడ్డిని కోరారు.వారి విజ్ఞప్తిపై స్పందించిన వేం నరేందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి సందీప్, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌లను కలిసి నియోజకవర్గ పరిస్థితులను వివరించి చర్చించాలని సూచించారు.ఆ సూచన మేరకు డాక్టర్ పి. నాగిరెడ్డి, తూము వేణు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చందిరి కొండల్ రెడ్డి కలిసి సందీప్, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌లను కలిసి కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, పాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించే అంశాలపై చర్చించారు.

స్థానికుల ఇళ్లన్నీ జాబితాలో చేర్చే వరకు పనులు సాగనివ్వం!

- 2,265 ఇళ్లకు గాను 847 మాత్రమే డ్రాఫ్ట్ డిక్లరేషన్‌లో నమోదు

- జెన్‌కో అధికారులను అడ్డుకున్న మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి

- ప్రాణాలు పోయినా వెనక్కి తగ్గేది లేదు.. నిర్వాసితుల హెచ్చరిక

మల్హర్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : తాడిచర్ల ఓసీపీ డేంజర్ జోన్ సమీపంలో పనులు చేపట్టేందుకు వచ్చిన జెన్‌కో అధికారులను స్థానిక మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి ఆధ్వర్యంలో నిర్వాసితులు శుక్రవారం తీవ్రంగా అడ్డుకున్నారు. స్థానికుల ఇళ్లన్నింటినీ డ్రాఫ్ట్ డిక్లరేషన్‌లో చేర్చి, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాస స్థలాలు కేటాయించిన తర్వాతే పనులు చేపట్టాలని తేల్చిచెప్పారు. తమ ప్రాణాలు పోయినా పనులు సాగనివ్వబోమని హెచ్చరించారు.

2,265 ఇళ్లలో 847 మాత్రమేనా?

2022లో విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌లో 2,265 గృహాలను గుర్తించిన అధికారులు, నాలుగేళ్ల పాటు వివిధ సర్వేల పేరుతో కాలయాపన చేసి 2026లో విడుదల చేసిన డ్రాఫ్ట్ డిక్లరేషన్‌లో కేవలం 847 ఇళ్లను మాత్రమే చేర్చడం ఏమిటని నిర్వాసితులు ప్రశ్నించారు. స్థానికుల ఇళ్లను కావాలనే జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



దుమ్ము, ధూళితో నరకయాతన

ఓసీపీ పరిసరాల్లో దుమ్ము, ధూళి, విషవాయువులతో ఇప్పటికే నరకయాతన అనుభవిస్తున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 23న నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో తమ అభ్యంతరాలు తెలియజేసినా అధికారులు సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. దరఖాస్తులు చేసుకోవాలని చెబుతున్నప్పటికీ తమకు నమ్మకం లేదని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులందరికీ న్యాయం చేయాలని కోరారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

స్థానికులకు అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, అక్రమ కేసులు పెడతామన్నా భయపడేది లేదని నిర్వాసితులు స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ డిక్లరేషన్‌లో తప్పిపోయిన ఇళ్లన్నింటినీ నమోదు చేసి, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాస స్థలాలు కేటాయించే వరకు డేంజర్ జోన్ సమీపంలో పనులు జరగనివ్వబోమని హెచ్చరించారు. ఆందోళనకారులకు జెన్‌కో అధికారులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ వారు వెనక్కి తగ్గకపోవడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. అనంతరం ఆందోళనకారులు నిరసన విరమించారు.



శ్రీధర్ బాబు చొరవతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం

- తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి

- హరే రామ హరే కృష్ణ సంస్థ సౌజన్యంతో భోజన వసతి

మల్హర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): మల్హర్ మండల కేంద్రానికి సమీపంలోని తాడిచర్ల గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో, హరే రామ హరే కృష్ణ సంస్థ సౌజన్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం అందించడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిచర్లలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి సర్పంచ్ బండి స్వామి

మల్హర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారులు, గ్రామ సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా కుటుంబ పోషణ బాధ్యతలు నిర్వహించే యజమానికి జీవిత బీమా భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు కోసం సదుపాయం కల్పించిందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో పాటు అవసరమైన ఇతర పత్రాలను తీసుకువచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్ల మహేందర్, ఇతర అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు, రైతులు పాల్గొన్నారు.



అసంపూర్తి పనులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం

- వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28:కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 18లో సీవరేజ్ పైపులైన్ పనులు అసంపూర్తిగా ఉండటంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ప్రాంతంలో పర్యటించి, ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లలోకి వర్షపు నీరు చేరి స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు.ఈ సందర్భంగా సీవరేజ్ పైపులైన్ నిర్మాణ పనులు ఎప్పటి నుంచో కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను నిలదీశారు. పనుల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయ్యేంత వరకు వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిర్ణీత



గడువులోగా పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈసారి ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి హ్యాట్రిక్ కొట్టాలి

... రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

--- శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీ మునిగంటి శ్రీనివాస్

నస్పూర్(మంచిర్యాల), నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తిలో శ్రీరాంపూర్ ఏరియా భూగర్భ గనులు అద్భుతంగా రాణిస్తున్నాయని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ఫైవ్ స్టార్ రేటింగ్‌లో జాతీయ స్థాయిలో నంబర్ వన్ స్థానంలో నిలిచి, కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ఆర్కే న్యూటెక్ గని ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, వరుసగా రెండోసారి ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడమే కాకుండా దేశంలోనే నంబర్ వన్ గనిగా ఆర్కే న్యూటెక్ నిలవడం పట్ల గని అధికారులు, ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఏడు విభాగాల్లో కఠినమైన పరిశీలనల అనంతరం ఇచ్చే ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అంత సులభం కాదు. సింగరేణి వ్యాప్తంగా ఐదు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ వస్తే, అందులో రెండు భూగర్భ గనులు మన శ్రీరాంపూర్ ఏరియా నుండే ఉండటం గర్వకారణం. ఈసారి కూడా ఆర్కే న్యూటెక్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి ఫైవ్



స్టార్ రేటింగ్ కమిటీ పరిశీలనకు శ్రీరాంపూర్ ఏరియా నుండి ఆర్కే–5 ఎస్ఆర్పీ–1, ఆర్కే న్యూటెక్ గనులు ఎంపికవ్వడం సంతోషకరమని, ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాలని ఆకాంక్షించారు. నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని ఇప్పటికే 100 శాతానికి పైగా అధిగమించిన ఆర్కే న్యూటెక్ గని, రక్షణ నిబంధనలు పాటిస్తూ ఈ ఏడాది 120 శాతం ఉత్పత్తిని సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్ మాట్లాడుతూ, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని సీసీఓ నిర్వహించిన రేటింగ్‌లో 99 శాతం మార్కులతో ఆర్కే న్యూటెక్ గని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచి సింగరేణి సత్తాను జాతీయ స్థాయిలో చాటిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గని మేనేజర్ శ్రీనివాస్, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోతుకూరి కొమురయ్య, సేఫ్టీ ఆఫీసర్ కొట్టే రమేష్, సంక్షేమ అధికారి పాల్ సృజన్, ఇతర అధికారులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూరగాయల సాగుకు రైతులు ముందకు రావాలి

జన్నారం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : రసాయనాలు వాడకుండా సహజ పద్ధతుల ధ్వారా కూరగాయల సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని మంచిర్యాల జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ అన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జన్నారం మండ లంలోని లింగయ్యపల్లె గ్రామంలో రైతులు పండించిన కూరగాయల పంటలను శుక్రవారం రోజున ఆయన పరిశీలించి రైతు లకు తగు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వివిధ సహజ కషాయాలను ముఖ్యంగా హ్యూమిక్ ఆసిడ్ తయారీ, ఫుల్విక్ ఆసిడ్ తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనాలు ఉపయోగించకుండా సహజ పద్ధతుల ద్వారా కూరగాయల సాగుకు ముందుకు రావాలని సూచించారు.కూరగాయల పంటల మూలంగా అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



వ్యవసాయ అధికారి సోదారి వీరన్న, జన్నారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సయ్యద్ అక్రమ్, కృషి సఖీలు జక్కుల రజిత, గోగు అంజలి, రైతులు లశెట్టి రవి, లశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు



వృత్తి విద్యా కోర్సులకు ఇంటర్వ్యూల నిర్వహణ.

భూపాలపల్లి కోల్ బెల్ట్ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) సింగరేణి సేవా సమితి (ఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వివిధ వృత్తి విద్యా కోర్సులైన టైలరింగ్, కంప్యూటర్ డీటీపీ , మగ్గం వర్క్, మల్టీమీడియా, జూట్ బ్యాగులు తయారీ కోర్సులకు ఫ్యాకల్టీల ఎంపిక నిమిత్తం ఈరోజు మైన్స్ రెస్క్యూ స్టేషన్, భూపాలపల్లిలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు కమిటీ సభ్యులుగా ఎస్ శి జిమ్ శ్రీ రామన్ వి. పాఠక్, డీజీఎం (ఫైనాన్స్) శ్రీ రాజేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ శ్రీ ఎస్. శ్యాంసుందర్, ంం కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సాయి కృష్ణ గార్లు హాజరయ్యారు.

ఇంటర్వ్యూలకు హాజరైన ఫ్యాకల్టీ అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను కమిటీ సభ్యులకు చూపించడంతో పాటు, తాము తయారుచేసిన వివిధ ఉత్పత్తులను (ప్రొడక్ట్స్) ప్రదర్శించి వాటి తయారీ విధానం, తమ నైపుణ్యాలను వివరించారు.

కమిటీ సభ్యులు అభ్యర్థుల విద్యార్హతలు, అనుభవం, బోధనా నైపుణ్యాలు, వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించి ఇంటర్వ్యూల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించారు.

మహిళలపై హింస నిర్మూలనకు నిర్వహిస్తున్న 16 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి మల్లేశ్వరి సూచనల మేరకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహముత్తారం మండలంలోని మీనాజీపేట, ఎర్రగుంట, కిష్టాపురం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మీనాజీపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో యాక్ట్), బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలల హక్కులు, బాలికల రక్షణ, బాల్య వివాహాల నివారణలో యువత, సమాజం బాధ్యతలపై విద్యార్థులకు వివరించారు. బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, బాలలపై జరిగే వేధింపులను గుర్తించడం, అటువంటి సందర్భాల్లో తీసుకోవాల్సిన చర్యలు, హెల్ప్‌లైన్ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.

అలాగే బాలికల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించే సుకన్య సమృద్ధి యోజనతో పాటు మహిళలు, పిల్లలు, బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు, అర్హతల గురించి వివరించారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, బాలికలకు విద్య, భద్రత, సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. బాలల రక్షణ కోసం అత్యవసర పరిస్థితుల్లో 112, బాలల సహాయం కోసం 1098, మహిళల సహాయం కోసం 181 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్టులు అనూష, మమత, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య స్కూల్‌లో ట్రస్మా బృందం అధ్యయన యాత్ర



జన్నారం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : ఏకలవ్య స్కూల్ లో ట్రస్మా బృందం చేసిన మూడు రోజుల అధ్యయన యాత్ర విజయవంతంగా ముగిసింది. తెలంగాణ రిక్గ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు ఆధ్వర్యం లో డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా లోని వివిధప్రైవేటు పాఠశాల 33 మంది కరస్పాండెంట్లు అమ్మ దాబాద్ లోని ఏకలవ్య స్కూల్లో చేసిన మూడు రోజుల అధ్యయన యాత్ర శుక్రవారంతో ముగిసింది. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రణాళిక, బోధనా పద్ధతు లు , రవాణా, తల్లిదండ్రుల భాగస్వామ్యం తదితర అంశాలపై వారు అధ్యయనం చేశారు.

ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ తెలంగాణలో 10+2 పాఠశాల విద్యా విధానాన్ని ప్రోత్సహించాలని, విద్యార్థు లను కేవలం ఐఐటీ ప్రవేశా లకే పరిమితం చేయకుండా సమగ్ర అభివృద్ధి,క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అందించాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును కేవలం ర్యాంకులు, మార్కుల ఆధారంగా కాకుండా వారి వ్యక్తిత్వం, ఆరోగ్యం, ఆనందం, జీవిత లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలని సూచించారు.

ఏకలవ్య స్కూల్‌లో నేర్చుకున్న ఉత్తమ విద్యా పద్ధతులను తమ పాఠశాలల్లో అమలు చేసి నాణ్యమైన విద్య అందిస్తామని 33 మంది కరస్పాండెంట్లు సంకల్పం వ్యక్తం చేశారు.

మూడు గిరిజన సంక్షేమ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగసాగర్

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

– పాఠశాలల సిబ్బందికి సూచన

భూపాలపల్లి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగసాగర్ శుక్రవారం జిల్లాలోని మూడు గిరిజన సంక్షేమ విద్యాసంస్థలను సందర్శించి పాఠశాలల నిర్వహణ, విద్యాబోధన, విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, భోజన సదుపాయాలు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎజెూనూ (గర్ల్స్), మేడిపల్లి, ఆప్స్ (గర్ల్స్), మహదేవపూర్, ఎజెూనూ (గర్ల్స్), కాళేశ్వరం పాఠశాలలను సందర్శించారు.

పాఠశాలల్లోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యం, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు నిర్దీత విద్యా ప్రణాళిక ప్రకారం సకాలంలో సిలబస్ పూర్తి చేసి, విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేలా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, కూరగాయలు, నిత్యావసర సరుకుల నిల్వలు, వంటగది పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన రికార్డులు, ఇతర మౌలిక వసతులను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డెన్లకు ఆదేశించారు.

విద్యార్థులకు పాఠశాలల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులను సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, వార్డెన్లు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగసాగర్ సూచించారు.

నేడు జరిగే నవోదయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- హుస్నాబాద్ మోడల్ స్కూల్‌లో 185 మంది విద్యార్థుల హాజరు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని స్థానిక మోడల్ స్కూల్‌లో శనివారం రోజున జవహర్‌లాల్ నవోదయ విద్యాలయ 2027-28 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఎ. వేణుకుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందన్నారు.పరీక్షకు మొత్తం 185 మంది విద్యార్థులు హాజరుకానుండగా,ఆంగ్ల మాధ్యమం నుంచి 158 మంది,తెలుగు మాధ్యమం నుంచి 27 మంది ఉన్నట్లు వెల్లడించారు.పరీక్ష నిర్వహణ కోసం ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక సీఎల్ఓతో పాటు తొమ్మిది మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి బి. మనీల,చీఫ్ సూపరింటెండెంట్ ఎ. వేణుకుమార్ తెలిపారు. అభ్యర్థులు ఉదయమే హాల్‌టికెట్, అవసరమైన గుర్తింపు కార్డులతో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.